ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

బుధవారం 10, జనవరి 2024 16 పేజీలు



## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ

2వ పేజీలో...

# విదేశీ దిగుమతులపై.. విచారణ జరగాలి

ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన రైతు సంఘం

రూ.కోట్ల విలువైన పామాయిల్ అంట్లపై సందేహాలు

నిర్ణీత కాలవ్యవధి లేకుండానే సరుకు ఎలా వచ్చింది

జన్యుపర సమస్యలు అనివార్యమా

ఆంధ్రాలో ఇప్పటికే కొనసాగుతున్న వివాదం

అమరావతి హైకోర్టులో తీర్పునకు సిద్ధం

అశ్వారావుపేట–ప్రభాతవార్త : తెలంగాణా ఆయిల్‌ఫెడ్ విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న షుమారు ఒక కోటి 50లక్షలకు పైగా పామాయిల్ స్ప్రౌట్స్ వ్యవహారం మీద ఉన్న తస్థాయి విచారణ జరిపించాలని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోయర్స్‌సొసైటీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసింది. అధ్యక్షులు తుంబూరు.ఉమామహేశ్వరరెడ్డి., కార్యదర్శి కొక్కిరపాటి.పుల్లయ్య ఈమేరకు మంగళవారం హైద్రాబాద్‌లో జరిగిన ప్రజావాణి లో ప్రతిని సమర్పించారు. ఇందులో వీరు అనేక అంశాలను ప్రస్తావించినప్పటికీ "సీడ్‌లింగ్స్ దిగుమతి-నర్సరీల నిర్వహణ" అనే అం శం రూ.కోట్ల రైతు శ్రమతో ముడిపడి ఉన్నది. దీనిమీద కొద్ది రోజులుగా దుమారం రేగుతున్నది.

2 లో..





2 లో..

## రైతుబంధు సాయం నత్తనడకనే

కర్షకులకు తప్పని ఎదురుచూపులు

కనికరం చూపని పాలకులు

ఖమ్మం, ప్రభాతవార్త : అదును దాటి సీజన్ గడుస్తున్నా రైతు బంధు నిధులు జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ కర్షకులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కాగా రైతుబంధు సాయం నత్తకడక సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం ఎకరంలోపు రైతులకే ఆలస్యంగా నిధులు జమ అవుతున్నాయి. మిగతా వారికి ఇంకా నిధులు అందకపోవడంతో వాటికోసం ఆశగానే అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరాకి రూ.15వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ ప్రస్తుతం గతంలో కెసిఆర్ సర్కార్ ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు ఏడాదికి రూ.10వేలు చొప్పున పంపిణీ ప్రారంబించింది.

## ట్రాక్టర్ల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

- జిల్లా ఎస్పీ రోహత్‌రాజు

8వ పేజీలో...




## ఆరుగురు వ్యాపారులకు జరిమానా

నయా దోపిడీ

తూనికల కొలతల శాఖ ఎక్కడ ?

కొరవడిన తనిఖీలు ...కథనానికి కదిలిన యంత్రాంగం

చర్లలో విస్తృతదాడులు

వార్త ఎఫెక్ట్

తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు, కేసులు నమోదు చేస్తాం

జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి కే.మనోహర్





8వ పేజీలో...



8వ పేజీలో...

## ప్రభుత్వ విధానాలని ప్రశ్నించే గొంతుకగా సీపీఐ

- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని

# విదేశీ దిగుమతులపై విచారణ జరపాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అదేమంటే 2021-2022 అలానే 2022-2023 ఆర్ధిక సంవత్సరాల్లో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ మలేషియా-ఇండోనేషియా-కోస్టారికా తదితర విదేశాలనుంచి ఇంపోర్ట్ చేసుకున్న సీడ్‌లింగ్స్ కన్‌సైన్‌మెంట్‌ని గమనిస్తే 1.50 కోట్లకు పైగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఏరియాని అభివృద్ధి పరచేందుకు ఈ ఇండెంట్ అవసరమే. ఐతే కొందరు నిపుణులు అందిస్తున్న శాస్త్రీయ సమాచారం ప్రకారం మనకు ఇతర దేశం నుంచి మనదేశానికి పామాయిల్ మొలకలు(స్ప్రౌట్స్) రావాలంటే అందుకు గరిష్ఠంగా రెండేళ్ళకు పైగా ప్రాసెస్ ఉంటుంది. మనం ఇండెంట్ పెట్టాలి. ఇన్నిలక్షల సీడ్‌లింగ్స్ సరఫరా చేసేందుకు ఆయా దేశాలకు వెసులు బాటు ఉండాలి. ఆ తర్వాత ఇరు దేశాల క్వారెంటైన్ పరీక్షలు గట్రా అబ్బో చాలా తతంగం ఉంటుంది. వాటన్నింటినీ ప్రభాతవార్త తరువాతి సంచికల్లో సమగ్రంగా అందించడం జరుగుతుంది. మరి ఇవేమీ లేకుండానే "హారీబురీగా" తెచ్చేశారని, అందువల్ల నాణ్యత విషయంలో సమస్యలు వస్తాయంటూ చాలారోజులుగా అనుమానాలున్నాయి. టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఇండెంట్ ఇచ్చిన తేదీ.,వాళ్ళుసరుకు పంపిన తేదీ.,ఈ వివరాలు అధికారికంగా అందినరోజు ఇందులో లోగుట్టేమిటో పసిగట్టవచ్చు. అంతేకాదు 2020-2021 నాటి ధరలతో పోలిస్తే తదుపరి కన్‌సైన్‌మెంట్లకు అధిక ధరలు చెల్లించారని కూడా అంటున్నారు. దీనికితోడు "మోర్టాలిటీ శాతం-నర్సరీల నిర్వహణలోని అనేక సర్దుబాట్లు" ఇలా ఎన్నో అనుమానాలు ఉన్నాయి. ఇవే నిజమైతే ఇదంతా రూ.కోట్ల రైతు ధనంతో కూడిన వ్యవహారం అవుతుంది. అంతేకాదు నాటిన తోటల్లో "ఆఫ్‌ప్లాంట్స్" వస్తే ఆ నష్టం లెక్కకట్టలేనిది. వీటిమీదనే తాజాగా ప్రజావాణిలో ముఖ్యమంత్రికి విన్నపాలు సమర్పించారు. సమగ్ర విచారణ కోరారు. ఈ ఫిర్యాదులోని మరో అంశం సిద్దిపేట రిఫైనరి-పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం. వీటిపై ముఖ్యమంత్రి ఎలా స్పందిస్తారో చూడాలి.

**ఆంధ్రాలో ఇప్పటికే నలుగుతున్న కల్తీ సమస్య :**

పొరుగున ఉన్న ఆంధ్రాలో ఈ కల్తీ పామాయిల్ మొక్కల సమస్య తీవ్రంగా ఉన్నది. ఎక్కడో కాదు అశ్వారావుపేట-దమ్మపేట మండలాలకు ఆనుకుని ఉన్న చింతలపూడి మండలంలో కొందరు రైతులు ఈమధ్యనే పామాయిల్ తోటలు వేసి నష్టపోయారు. ఓ ప్రైవేటు కంపెనీ వీరికి ఈ మొక్కలు సరఫరా చేస్తే అవి కల్తీలయ్యాయి. 10మంది రైతులు 20 హెక్టార్ల విస్తీర్ణంలో ఆ ప్రైవేటు కంపెనీని నమ్మి తమ కష్టమంతా ధారవోసి రూ.లక్షలు ఖర్చుచేసి సాగుచేశారు. తీరా అవన్నీ కల్తీ మొక్కలని, జన్యుపరమైన లోపాలున్నాయని తెలుసుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హార్టికల్చర్ కమీషనర్‌కి ఫిర్యాదుచేశారు. దీనిపై ఆయన సమగ్ర విచారణ జరిపి, రైతుల పక్షానే న్యాయం ఉందని ధృవీకరించి, ఎకరా ఒక్కంటికి రూ.3.60 లక్షల నష్ట పరిహారమివ్వమని ఆర్డర్ వేశారు. దీనిపై ఎపి హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్: 28368/2023 పై అప్పీల్ నలుగుతున్నది. తీర్పు రిజర్వ్ అయి ఉన్నది.

పామాయిల్ ఏక్ట్‌లో హార్టికల్చర్ కమీషనర్‌కి సర్వాధికారాలుంటాయి. అందువల్ల కోర్టు తీర్పు సగటు రైతుకి అనుకూలంగానే ఉంటుందని ఆశిస్తున్నారు. తెలంగాణా సమస్య కూడా భవిష్యత్తులో ఇలానే ఉండబోతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. కంగారు కంగారుగా కాళేశ్వరాన్ని కడితే ఏమయిందో.,అంతే కంగారుగా విదేశాలనుంచి సీడ్‌లింగ్స్ తెచ్చినా అదే జరుగుతుందంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. చూద్దాం ఏం జరుగుతుందో. అంతా మంచిగా ఉంటే ఫర్వాలేదు. అందుకనే కదా రైతు సంఘం ఈరోజున ఈ సమస్యమీద ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసింది.

# రైతుబంధు సాయం.. నత్తనడకనే

**(మొదటి పేజీ తరువాయి..)**

యాసంగి పెట్టుబడి కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతులకు ఖాతాలో జమ చేస్తుంది. రైతుబంధు సాయం నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజు తమ సెల్ ఫోన్‌లలో మెసేజ్ చెక్ చేసుకుంటున్నారు. రైతు సాయం జమ కాకపోవడంతో కొంతమంది రైతులు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరగా రైతుబంధు సాయం జమ చేయాలని కోరుతున్నారు. పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి యాసంగి పంట సాగు చేసి రైతులు రైతుబంధు సాయం కోసం నిరీక్షిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే వానాకాలం నుంచి భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున డబ్బులు జమ చేయనున్నట్టు పేర్కొంది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తోంది. గత ప్రభుత్వం ఏడాదికి రెండు పంటలకు రూ.10వేలు పెట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.5వేలు కలిపి ఇచ్చేందుకు నిర్ణయించింది. కాగా ప్రస్తుత మాత్రం పాత పద్ధతిలోనే రైతుబంధు సాయం పంపిణీకి కొత్త ప్రభుత్వం పచ్చ జెండా ఊపి వారం రోజులు గడిచిపోతున్న నేటికి ఎకరం దాటిన రైతులకు రైతుబంధు నిధులు బ్యాంకుల్లో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ పలువురు రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఏ రైతుకు ఎన్ని ఎకరాల వరకు ఏరోజు జమ చేస్తున్నారో స్పష్టత ఇచ్చే నాథుడే కరవడంతో బక్క తిక్కన బక్క రైతులు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హాయంలో రోజుకు ఎకరాం చొప్పున పెంచుతూ 15 రోజుల్లో రైతు బంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ జరుగుతుండేది. అది కూడా ఎన్ని ఎకరాలు ఉన్న అంత మొత్తంలో ఎకరానికి రూ.5వేల చొప్పున ప్రభుత్వం రైతు బందులను నిధులను సదరు రైతు ఖాతాలో జమ చేస్తుండేది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకు రైతు బంధు సాయం చేస్తుందో స్పష్టత లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. చేతిలో చిల్లి గవ్వ లేక సేద్యానికి కావాల్సిన పెట్టుబడుల కోసం గ్రామాల్లోని వ్యవసాయ రైతాంగం వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లాలుగా ఉన్నాయి. డిశంబర్ 11న రైతుబంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసి రోజులు గడిచిపోతున్నా ఎకరం లోపు భూములు కలిగిన రైతులకు రైతు బంధు సాయం నిధులు పూర్తిగా జమకు నోచుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ అభినందన వేడుకలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మల్లెమడుగు, ఎదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించడమే తానంకు ఇచ్చే ఘనమైన నివాళి

**ములకలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :**

మండలంలో విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడమే తానం రవీందర్‌కు మనమిచ్చే నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చౌటిగూడెంలో తానం రవీందర్ 3వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన అన్నవరపు ముందుగా తానం రవీందర్ స్మారక స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో తానం ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజామనిషిగా మన్నలను పొందారన్నారు. మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ బాధ్యులు భూక్యా రమేష్, మాలోతు రావూజా, నిమ్మల మధు, మంచాల సారయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, తానం రాంబాబు, తానం వెంకటమ్మ, తానం వంశీ, కోండ్రు రాఘవయ్య, నరేష్ పాల్గొన్నారు.

## సహకార సంఘాల పాలకవర్గాలు, సిబ్బంది అవగాహనతో పనిచేయాలి

**పాల్వంచ, జనవరి 9 - ప్రభాతవార్త:**

సహకార సంఘాల పాలకవర్గాలు, సిబ్బంది అవగాహనతో పనిచేసినప్పుడే సంఘాల అభివృద్ధి జరుగుతుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ సభ్యుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు సౌజన్యంతో టీఎస్‌కాబ్ సహకార శిక్షణ సంస్థ ద్వారా ఫ్యాకల్టీ విజయశంకర్, సీహెచ్‌వీ సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీని ఆయన సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో ఆబీ ఉర్ రెహ్మాన్, వివిధ సొసైటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడి

**పాల్వంచ క్రైం, జనవరి 9 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం సూరారం గ్రామ శివారు నర్సమ్మగుడి సమీపంలో పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేశారు. ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.33,900 నగదుతో పాటు ఏడు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ బెల్లం సత్యనారఆయణ, ఎస్సైలు ప్రవీణ్, సుమన్‌లు తెలిపారు.

# డాక్టర్స్ మెడికల్ అకాడమీ కోడైరెక్టర్ ఈశ్వర్‌కి దక్కిన రెండు అవార్డులు



**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 9, ప్రభాత వార్త:**

డాక్టర్స్ మెడికల్ అకాడమీ కోడైరెక్టర్ గా భాద్యతలు నిర్వర్తిస్తూ, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యులకు సుపరిచితమైన రాయల ఈశ్వరి కి తెలంగాణ అవార్డును గెవలడ మేగాకుండా బెస్ట్ బిసినెస్ ఉమెన్ అవార్డు, నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు,మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డ్ సాధించడం విశేషం. గత సంవత్సరం దాదాపు 100 గవర్నమెంట్ సీట్లు సాధించి కేవలం 5 సంవత్సరాలలోనే 250 మంది విద్యార్ధులకు గవర్నమెంట్ మెడికల్ సీట్లు సాధించిన డాక్టర్స్ మెడికల్ అకాడమీకి, ఖమ్మం కు కోడైరెక్టర్ గా



భాద్యతలు నిర్వర్తిస్తూన్న రాయల ఈశ్వరి సతీష్ కి తగిన గుర్తింపు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాదులో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, సినిమా హీరో సుమన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈశ్వరి సతీష్ కు అవార్డులు లభించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా ..!

*-ఆకట్టుకున్న గిరిబిడ్డల విజ్ఞాన ప్రదర్శనలు -మంత్రముగ్ధులను చేసిన బాలబాలికల ఆటపాట-రెండవ రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్*

*భద్రాచలం, ప్రభాతవార్త :*
భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోస్ ప్రోగ్రాం రెండవ రోజు మంగళవారం



కూడా ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. తెలంగాణ రాష్ట్రం నుండి 33 జిల్లాలకు చెందిన 1500ల మంది బాలబాలికలు ఈ ఇగ్నైట్ ప్రోగ్రాంలో పాల్గొంటున్నారు. యూత్ పార్లమెంట్, యూఎన్‌వో, ఫ్లోర్ ఆర్ట్, స్పెల్ బీ, ఫ్యాషన్ షో, వ్యాసరచన, వకృత్వ, స్పాట్ ట్రాయింగ్, వీడియో మేకింగ్, స్టోరీ టెల్లింగ్, సైన్స్ ఫెయిర్, పాటల పోటీ, గ్రూప్ డ్యాన్స్ తదితర 28 అంశాల్లో పోటీలు నిర్వహిస్తుండగా బాలబాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గెలుపొందిన బాలబాలికలకు పారితోషికంతో పాటు, ప్రశంసాపత్రం, ట్రోఫీలు అందజేస్తున్నారు. ప్రతి పోటీ రసవత్తరంగా సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రీజియన్‌లో నిర్వహించిన ఇగ్నేట్ ఫెస్ట్‌లో పాల్గొని గెలుపొందిన బాలబాలికలు ఈ స్టేట్ మీట్‌లో పాల్గొంటూ ఉండడంతో ప్రతి పోటీ ఆసక్తికరంగా సాగుతోంది. ప్రధానంగా యూత్ పార్లమెంట్, యూఎన్‌వో సెట్టింగ్, బాలబాలికల ప్రదర్శిస్తున్న తీరు అపురూపంగా ఉంటుంది. నిజంగా ఇది



పార్లమెంట్, ఐక్యరాజ్యసమితి కార్యాలయాల సమావేశ ప్రాంగణాల ...? అని ఆశ్చర్యపరిచేలా బాలబాలికల ప్రదర్శనలు ఉంటున్నాయి. పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు ఈ ఇగ్నైట్ ఫెస్ట్‌లో పాల్గొని గిరిబిడ్డలు ప్రదర్శిస్తున్న విద్యావిజ్ఞానిక, సాంస్కృతిక అంశాలను పరిశీలిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**-ఇగ్నైట్ విజ్ఞానాన్ని పంచుతుంది**
**-ఎం.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సెక్రటరి ఏసీఏడీ**

భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోష్ గిరిబిడ్డలకు ఎంతగానో విజ్ఞానం పంచుతోందని, గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరి ఏసీఏడీ ఎం.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇగ్నైట్ ఫెస్ట్‌లో భాగంగా రెండవ రోజు మంగళవారం జరిగిన వివిధ అంశాలకు సంబంధించిన పోటీలను స్వయంగా పరిశీలించారు. మొత్తం 28 అంశాల్లో



బాల బాలికలు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి తరలి వచ్చిన బాలబాలికలకు మర్చిపోలేని వేడుక అని తెలిపారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా బాలబాలికల్లో మరింత సృజనాత్మక శక్తి పెంపొందుతుం దన్నారు. విద్యతో పాటు గిరిబిడ్డలు అన్ని





రంగాల్లో రాణించాలంటే ప్రతి అంశంపై దృష్టి సారించి ముందుకు సాగాలని కోరారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు.

**-విజయవంతంగా ఇగ్నైట్ ఫెస్ట్**
**-ఎస్ శ్రీనివాసకుమార్, ఓఎస్డీ ఏసీఏడీ గిరిజన గురుకులాలు**


భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ విజయవంతంగా సాగుతోంది. గిరిజన గురుకులాల ఓఎస్డీ ఎస్.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. రెండవ రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్ ప్రోగ్రాంని స్వయంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాలబాలికలకు, స్టాఫ్‌కు భోజన వసతి సౌకర్యం కల్పించి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్‌లో ఉల్లాసంగా విద్యార్థిని, విద్యార్థులు



పాల్గొంటున్నారని, వారు అనేక అంశాల్లో అవగాహన పొందుతున్నారని తెలిపారు. చిన్నప్పటి నుంచే గెలవాలనే తపన వారికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో



దోహదపడతాయని అన్నారు. సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఓఎస్డీ, సీఈఎస్ సుమలత, భద్రాచలం ఐటిడిఏ గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ ధికారి తుమికి వెంకటేశ్వరరాజు, వరంగల్ ఆర్సీ ఓడీఎస్ వెంకన్న, మహబూబ్‌నగర్ ఆర్‌సీవోకే నాగార్జున, మహబూబాబాద్ ఆరీవోపీ అగస్టీన్, నల్గొండ ఆర్సీవోకే లక్ష్మయ్య, అదిలాబాద్ ఆర్సీవోవి గంగాధర్, మెదక్ ఆర్సీవో సంపత్‌కుమార్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల



ప్రిన్సిపల్ ఎం.దేవదాసు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, బాల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపన్యాస పోటీలు

*భద్రాచలం ప్రభాతవార్త:*
భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్.కృష్ణవేణి అధ్యక్షతన నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మై భారత్ వికసిత్ భారత్ 2047 జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి పోటీదారులు హాజరవ్వడం జరిగింది. ఈ పోటీలకు న్యాయ నిర్ణేయితలుగా తెలుగు విభాగం నుండి కిపిడి వరరాజు, ఇంగ్లీష్ విభాగం నుండి కె.రమాచంద్రరావు, హిందీ విభాగం నుండి రాజేశ్వరి న్యాయ నిర్ణేయితలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో జిల్లా నుండి టి.సాయి స్నేహిత్ మొదటి బహుమతిని పొంది రాష్ట్రస్థాయి 12వ తారీఖు



జరుగు ఉపన్యాస పోటీలకు ఎంపిక అవటం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకులు కే.పవన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.ఆనంద బాబు, ఎన్‌వైకే సభ్యులు నరేందర్, నరేష్ పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆదర్శ పాఠశాలల్లోప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*
6వ తరగతిలో అడ్మిషన్ పొందేందుకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 22లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. ఓసి విద్యార్థులకు 200, ఎస్సీ, ఎస్టీ, బిసి, దివ్యాంగుల, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు అడ్మిషన్ ఫీజు చెల్లించాలని, వివరాల కోసం ఆదర్శ పాఠశాల వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు

## నేరాలు-దారుణాలు

## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవజీవన ప్రియ



*వైరా,జనవరి09,ప్రభాతవార్త:*
సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ దంపతుల కూతురు నవజీవనప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. మంగళవారం నవజీవన ప్రియ మరణానంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత, అభ్యుదయ భావాలు, ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్యపరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. 27 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజి డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తారక రామారావును కలిసిన కౌన్సిలర్లు

*వైరా,జనవరి09, ప్రభాతవార్త:*



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హైదారబాద్‌లో తెలంగాన భవన్‌లో వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు, 11వ వారర్డు కౌన్సిలర్లు వైరా నియోజకవర్గ పార్లమెంటు కమిటీ సభ్యులు అయిన మాదినేని సునీత, దారెల్లి పవిత్రకుమారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాలొనగన్న అనంతరం చాంబర్‌లో తారక రామారావును కలిశారు. వైరా నియోజకవర్గంలో పార్టీ ఓటమికి గల కారణాలు పరిస్థితులను కౌన్సిలర్లు ఆయనకు వివరించారు. కలిసిన కౌన్సిలర్లకు అధైర్యపడవద్దని, రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని ఆయన తెలిపారు.

## రైలునుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

*బోనకల్, జనవరి 09, ప్రభాతవార్త*
రైలునుంచి ప్రమాదవశాత్తు జారిపడి యువకునికి గాయాలైన



సంఘటన బోనకల్ మండల పరిధిలోని రామాపురం రైల్వేగేటు దగ్గరలో మంగళవారం జరిగింది. మహారాష్ట్రలని చంద్రపూర్ జిల్లా వాసి సంజయ్ సుతారి మేస్త్రీగా విజయవాడలో పని చేసేందుకు స్వగ్రామం నుంచి విజయవాడ వెళ్లుతుండగా మంగళవారం ఒంటిగంట రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు రామాపురం గేటు సమీపంలో జారిపడి గాయపడ్డాడు. రైల్వే సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న 108 సిబ్బంది కోట భాను సహాన్, కంచెపోగు ఆదాము ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.




# గిరిజనులు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :* పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులు వ్యవసాయంతో పాటు సీజనల్ పరంగా వచ్చే ఇప్పపువ్వు సేకరణను కూడా సేకరించుకుని ఆర్థికంగా స్వావలంభన దిశగా అడుగులు వేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో ఇప్పపువ్వు మొక్కలను యూనిట్ అధికారుల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఖండాంతరాలలో పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలంలో రాములవారికి అతిప్రీతి పాత్రమైన ప్రసాదం ఇప్పపువ్వు అని, రాముల వారికి ఇప్పపువ్వు అంటే చాలా ఇష్టమని అన్నారు. అటువంటి మహిమ గల ఇప్పపువ్వును మూడు నెలల సీజనల్ టైంలో గిరిజనులు సేకరించి, ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇప్పపువ్వు మొక్కలను తన వంతు సహకారంగా 2500 మొక్కలను సేకరించి గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గిరిజన రైతులు తాము చేసుకునే వ్యవసాయంతో పాటు పొలం గట్లపైనే ఖాళీగా ఉన్న ప్రదేశాలలో, నర్సరీలలో ఇప్ప పువ్వుకు సంబంధించిన మొక్కలను పెంచి అంతరించి పోతున్న ఇప్పపువ్వు సంపదను వృద్ధిలోకి తేవాలని, అలాగే ఇప్పపువ్వు వలన కలిగే ప్రయోజనాలు లాభాలు గురించి గిరిజనులకు బాగా అవగాహన కలిగి ఉన్నందున గిరిజనులు ఇప్ప పువ్వును సేకరించి జీసీసీకు అమ్మి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ప్రస్తుతం ఐటిడిఏ కార్యాలయంలో నాటిన ఇప్పపువ్వు మొక్కలను సంరక్షించడానికి సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌వో సురేష్‌బాబు, ఏసీఎంవో రమణయ్య, ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, ఐటీడీవో నర్సింహారావు, మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :* అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నెల నెల ఆహారం అనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని పేషెంట్లకు, వారి యొక్క సహాయకులకు ఉచిత భోజన ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భద్రాచలం సబ్ జైల్ సూపరింటెండెంట్ జే.ఉపేందర్ పాల్గొని భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ప్రతి నెల ఆహారాన్ని పేషెంట్లకు ఉచితంగా అందించడం మంచి కార్యక్రమమని అభినందించారు. ఎంతో వ్యయ ప్రయాసాలతో కూడిన కార్యక్రమం అయినప్పటికి నిర్విరామంగా చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి చెక్కదాస్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు చంద్రబోస్ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మస్తాన్, సభ్యులు ఉస్మాన్, అమీర్, ఖాయం, ఇమామ్‌పాషా, సాదిక్‌పాషా, వెంకట్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :* మంగళవారం భద్రాచలం పట్టణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఆ సంఘ మాజీ అధ్యక్షుడు అందుర్తి క్రాంతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా జంపాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా అందుర్తి రాజకుమార్, కోశాధికారిగా సోమనపల్లి నాగేశ్వరరావు ఎన్నుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ఆదిమూల శ్రీకాంత్, కార్యదర్శులుగా వై.ఉపేందర్, వై.నరహరి, ఎం.రామకృష్ణ, పి.నాగేంద్ర, కే.మధు ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు కొంగర శ్రీను, మల్లాజీ కుమారస్వామి, వెలగంటి రఘునాధబాబుల సమక్షంలో ఈ ఎన్నికలు జరగగా, శ్రీను, రవి, సత్యనారాయణ, స్వామి, సాయి, నరసింహారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు నూతనంగా ఎస్పీగా విధుల్లో చేరిన రోహిత్‌రాజ్ ఐపీఎస్ ను మంగళవారం మైనార్టీ నాయకులు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి.ఖరీం పాషా పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ నాయకుడు గౌసుద్దీన్, లక్ష్మీదేవిపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు అయుబ్‌ఖాన్, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మీరా, తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

**-వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ సూపర్‌వైజర్ మధుబాబు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*




ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని వైఆర్‌జీకేర్ లింక్ వర్క్ సూపర్‌వైజర్ మధుబాబు గ్రామస్తులకు తెలిపారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో వైఆర్‌జీకేర్ లింక్ వర్క్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామసర్పంచ్ భూక్యా చందు ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం గ్రామస్తులకు హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ డీ.జరీన, టీ.రాణి, టీ.వరలక్ష్మి, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, ఆశావర్కర్ బాబులమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ విజయ నిర్మల, వనజాక్షి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::* ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుల్లో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం రాజమ్మ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐటిడిఏ భద్రాచలం ద్వారా అందించిన స్వెట్టర్‌లు, నైట్ డ్రస్సులను సర్పంచ్ సరియం రాజమ్మ చేతులమీదుగా మంగళవారం విద్యార్థినిలకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. విద్యార్థులు విద్యలో రాణించి తల్లిదండ్రులు, గురువులు తమపై నమ్మకాన్ని నిలబెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, తద్వారా జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడే అవకాశం ఉంటుందని ఆమె విద్యార్థినిలకు తెలిపారు. అలాగే 10వ తరగతిలో 10/10 జీపీఏ సాధించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆమె విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ధనసరి నాగమణి, వార్డెన్ పి.జానకమ్మ, పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న పట్టాలకు విముక్తి కల్పించాలి

**-దుమ్ముగూడెం తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన ఆదివాసీ సంఘ నాయకులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::* ఏజెన్సీ ప్రాంతంలో పట్టా పుస్తకాలు రాక అనేక ఆదివాసీ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న పట్టాలను అందించి వారికి విముక్తి కల్పించాలని ఏఎస్పీ, ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర దుమ్ముగూడెం తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో పలువురు రైతులు దుమ్ముగూడెం తహసిల్దార్‌కు మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సోందె మల్లుదొర మాట్లాడుతూ .. వారసత్వంగా వస్తున్న ఆదివాసీల భూముల విషయంలో పట్టాలు అందక ఎన్నో సంవత్సరాలుగా ఆదివాసీలు ఇబ్బందులు పడుతున్నారని, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వారితో మాట్లాడుతూ .. పెండింగ్‌లో ఉన్న పట్టా పాస్‌పుస్తకాలు ఆదివాసీలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గుండు వెంకటేష్, ఉపసర్పంచ్ రామచంద్రయ్య, కోరం బుర్రయ్య, సోడి సాయి, సోడి రామారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

**-వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గుడి చైర్మన్ గణేష్‌రెడ్డి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::* దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి దేవాలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం వాస్తవ్యులు చింతం రాజశేఖర్, కృష్ణవేణి దంపతులు, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ అమ్మవారికి మంగళహారతులు అందించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నంబూరి సురేష్ వారి కుటుంబసభ్యులు ఇచ్చిన సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గుడి చైర్మన్, సభ్యులు**

వార్త దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు మంగళవారం దేవాలయ ఆవరణలో ఆవిష్కరించారు. తొలుత అమ్మవారి దేవాలయంలో నూతన క్యాలెండర్‌లకు పూజలు నిర్వహించి, అనంతరం క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక వార్త అని, ప్రజల్లో వార్త పత్రికకు ఎంతో పేరు ఉందని, ఈ సందర్భంగా ఆయన చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కెల్లా శ్రీరాములు, దల్లి వేణుబాబు, కారేపల్లి రాంబాబు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ విద్యార్థికి బంగారు పతకం

## వైస్‌చాన్స్‌లర్, ఇస్రో చైర్మన్‌చే పతకం అందకున్న సాయికుమార్




*సత్తుపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:*
సత్తుపల్లి మండలం, బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలో బీటెక్ మెకానికల్ ఇంజనీర్ చదివిన నరిశెట్టి సాయికుమార్ జేఎన్‌టియులో ఈనెల 5న జరిగిన స్నాతకోత్సవంలో బంగారం పతకం అందుకొని కళాశాలకు మరో సారి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారు. హైదరాబాదులోని ఈనెల 5వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి స్నాతకోత్సవంలో వైస్ చాన్స్‌లర్ నర్సింహారెడ్డి, ఇస్రో చైర్మన్ శోభనాథ్ చేతుల మీదుగా ఇంజనీరింగ్ విద్యార్థి నరిశెట్టి సాయి కుమార్ బంగారు పతకం అందుకోవడం చాలా అరుదైన అవకాశమని కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి, మెకానికల్ ఇంజనీర్ విభాగాధిపతి డా. కె. భాస్కర్ ముత్యాలు మంగళవారం పత్రికలకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కూడా తమ కళాశాలకు చెందిన ఎంబిఏ, ఇసిఇ విద్యార్థులు కూడా బంగారు పతకం అందుకోవడం జరిగిందని వారు అన్నారు. నిరంతర లక్ష్య గమనమే విజయాలకు కేంద్ర బిందువని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అధినేత, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి బంగారు పతకం సాధించిన సాయికుమార్‌కు అభినందనలు తెలిపారు. నిరంతర శిక్షణ, పట్టుదల, తల్లిదండ్రులు అండగా నిలిచిన తీరును అర్థం చేసుకొని లక్ష్య సాధనకై పోరాటం చేసిన విద్యార్థినీ, విద్యార్థులు తమ జూనియర్స్‌కు మార్గదర్శకంగా నిలిచారని వర్చువల్‌గా పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు డా. బండి పార్థసారథిరెడ్డి అభినందనలు తెలిపారు. అ లాగే విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద మరియు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్ కుమార్, కళాశాల ఛీఫ్ కౌన్సిలర్ కోటగిరి వెంకట జౌహర్, అన్ని బ్రాంచ్‌ల విభాగాధిపతులు, ఫ్యాకల్టీమెంబర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# నాణ్యత లేని పైప్‌లు వాడటం వలన పగిలిన పోతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్లు

**- వేల కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం- అప్పటి కాంట్రాక్టర్, ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్**

*కల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త*
మిషన్ భగీరథ మెయిన్ పైప్‌లైన్ పగిలిపోయి పెద్ద ఎత్తున నీళ్ళు పడమర లోకారం వాగులోకి వెళ్తున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వైరా నుండి లోకారం వయా వేంసూరు వరకు మెయిన్ పైప్‌లను నాసిరకంగా వాడటం వలన ఎక్కడ పడితే అక్కడ పైప్‌లైన్‌లు పగిలి నీళ్ళు బయటకు వచ్చి పొలాలు, గ్రామాలు సైతం నీట





మునిగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా పగిలిపోవడం వలన నెల రోజులలో 20 రోజులు మాత్రమే మిషన్ భగీరథ నీళ్ళు ప్రజలకు సరఫరా అవుతున్నాయి. పైప్‌లైన్‌లు పగిలిపోవడం వలన ఒకోసారి ఈ 20 రోజులు కూడా నీళ్ళు సరఫరా అవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఉపయోగించి నాణ్యత లేని పైప్‌లు వాడటం మూలాన వాటర్ ఒత్తిడికి తట్టుకోలేక పైప్‌లు ఎక్కడి అక్కడే పగిలిపోతున్నాయి. ఈ విషయమై అధికారులకు తెలియపరిచినా కూడా మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలా నాసిరకం పైప్‌లు వాడి నిధులు దుర్వినియోగం చేసిన సదరు కాంట్రాక్టర్‌పై ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కమిటీ వేసి విచారించి సదరు కాంట్రాక్టర్, ఇంజనీర్లపై తగు చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల వివరణ...**

ఈ విషయమై పై అధికారులను వివరణ కోరగా పగలిపోయిన పైప్‌లను మరమ్మత్తులు



చేయంచుకుంటూ వస్తున్నామని, త్వరలో మరమ్మత్తులు పూర్తి చేసి పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు సరఫరా చేస్తామని వివరణ ఇచ్చారు.

# తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ పుస్తకాల వితరణ

*కల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త*
బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ఉపయోగపడే విధంగా రూ. 16 వేలు విలువగల గ్రంథాలయ పుస్తకాలను మంగళవారం తోపుడు బండి ఫౌండేషన్ సాధిఖ్ అలి, పి. పద్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు 10/10 జిపిఏ పాయింట్లు సాధించే విద్యార్థినులకు రూ. 25 వేల రూపాయల నగదు పారితోషికంగా అందజేయడానికి హామి ఇచ్చారు. పాఠశాలలో నెట్ సౌకర్యమునకు అవసరమైన సంవత్సర ఖర్చును అందజేస్తానని,



కంప్యూటర్లకు కావాల్సిన యూపిఎస్‌ను త్వరలో సమకూరుస్తానని హామి ఇచ్చారు. గత సంవత్సరంలో ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతన స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని వన్నెపురపు చస్మితకు రూ. 5 వేల ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. విద్యారినిలు పోటీపడి చదవి ప్రథమ శ్రేణిలో మార్కులు సాధించుటకు, చదువులో పోటీతత్వం పెంపొందించడం కోసం



ప్రోత్సాహకాలను అందుకోవాలని విద్యార్థినిలను కోరారు. విద్యార్థినిలు విద్యా, క్రీడ అన్నిరంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండి ఫౌండర్ సాధిఖ్ అలి, పాఠశాల హెచ్‌ఎం పి. పద్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అనాధలకు అన్నం ఫౌండేషన్ అన్నదానం

*చింతకాని, జనవరి 9,, ప్రభాతవార్త :*
మండల పరిధిలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం విజయ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నం ఫౌండేషన్‌లో సేవా సంస్థలో ఉన్న సుమారు 250మంది అనాధలకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బాల్యంలో తనకు చదువు చెప్పిన చింతకాని జడ్పీఎస్ఎస్ పాఠశాల తెలుగు పండిట్ రామనుజన్‌స్వామిని ఆహ్వానించారు. అతనితోపాటు తన చిన్ననాటి స్నేహితులు, క్లాస్‌మెంట్స్ అందరూ కూడా



ఈ పుట్టినరోజు వేడుకకు హాజరైయ్యారు. అనంతరం తెలుగుపండిట్ రామానుజన్‌స్వామి మాట్లాడుతూ.... నా శిష్యులందరూ కూడా ఇలాంటి మంచి మనస్సు కలిగి ఉన్నారు.

తన మిత్రుడు పుట్టినరోజుని ఇంత ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ హాజరు కావడం దీనికి నన్ను ఆహానించడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులని తీర్చిదిద్దాను. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ మంచి డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఉద్యోగాలు చేస్తూ ఉన్నారని ఆయన గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమలో విజయ్ కుటుంబ సభ్యులు తన చిన్ననాటి మిత్రులు పెరిక నాగేశ్వరరావు, కట్ల నాగార్జున, పోనాటి మనోజ్, నాగచారి, కిరణ్, ఏజోబు, రమేష్, హరినాథ్, మురళి, మురళీకృష్ణ, రామకృష్ణ, మరికొందరు మిత్రులు హాజరై పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## పెండింగ్ చలానాలను చెల్లించండి: ఎస్సై రాజేందర్



*చింతకాని, జనవరి 9,, ప్రభాతవార్త :*
వాహనాలపై ట్రాఫిక్ చలానాల్లో ప్రభుత్వం ప్రకటించిన రాయితీని సద్వినియోగం చేసుకొని పెండింగ్ చలానాలను కట్టుకోవాలని ఎస్సై రాజేందర్ వెల్లడించారు. మండల కేంద్రమైన చింతకానిలో మంగళవారం వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. వాహనదారులకు గతంలో ఉన్న పెండింగ్ చలానాలను మీ సేవ ద్వారా కట్టించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రకటించిన రాయితీ గడువు ముగుస్తుండటంతో వాహన చోదకులు చలానాలను చెల్లించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై 80శాతం భారీ వాహనాలతో పాటు 4చక్రాల వాహనాలపై 60శాతం రాయితీ ఉన్నదని అట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ చలానాలను మీ సేవ అన్‌లైన్ యూపీఐ ద్వారా చెల్లించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటకిషోర్, సురేష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లల సర్వే



*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 09, ప్రభాతవార్త:*
మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల కాంప్లెక్స్‌లలోని బడి బయట పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో జాయిన్ చేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి కె. లక్ష్మీ పర్యవేక్షణలో మంగళవారం బడి బయట సర్వే నిర్వహించారు. బడి బయట పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్చడం జరిగింది. ఈ సర్వే మండలంలోని వడ్లగూడెం, మందలపల్లి, అల్లిపల్లి, గాంధీనగరం, ముష్టిగుండ గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమంలో టిఆర్‌టియు ఎం. భాను ప్రియ, టి. నాగేశ్వరరావు, వగ్గెల వెంకటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, బి. నాగకృష్ణ, పి. సుహాసిని, ఆర్. స్రవంతి తదితరులు సర్వేలో పాల్గొన్నారు.




## డీఎంఎఫ్‌టీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం, జనవరి 9 - (ప్రభాతవార్త):



సింగరేణిలో డీఎంఎఫ్‌టీ నిధులు దుర్వినియోగం చేరసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సీఎండీ బలరాంను కలిసి అభినందనలు తెలిపారు. డీఎంఎఫ్‌టీ నిధులు అవతవకలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, నాని పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి సమ ప్రాధాన్యత

కొత్తగూడెం, జనవరి 9 - (ప్రభాతవార్త):




సింగరేణి సంస్థ అభివృద్ధి, కారఖ్మకుల సంక్షేమం రెండింటికీ సమ ప్రాధాన్యతను ఇస్తూ గుర్తింపు సంఘం బాధ్యతను, నెరవేరుస్తామని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు స్పష్టం చేశారు. మంగళవారం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఆరేళ్ల బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ హయాంలో కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకపోగా పైరవీలతోనే కాలం వెళ్లదీశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, రమణమూర్తిలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

చంద్రుగొండ, జనవరి 9 - (ప్రభాతవార్త):

మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసం 24వ రోజును పురస్కరించుకొని గోదాదేవి అమ్మవారికి ముత్యాలహారతి సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బోడెం వెంకన్నశాస్త్రీ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ముత్యాల హారతికి పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారి కుక్కడపు హరిబాబు దంపతులు పాల్గొన్నారు.



# సీన్ రివర్స్...

- టేకులపల్లిలో ఇసుక ట్రాక్టర్ల హల్‌చల్
- అటవీ అధికారుల వాహనాన్నే ఢీ కొట్టిన ఇసుక ట్రాక్టర్
- అలుసిచ్చిన అధికారులకే ఎగనామం పెడుతున్న ఇసుకాసురులు
- అడ్డుకునేందుకు యత్నించగా సిబ్బందిపై దాడి
- రెండు ట్రాక్టర్లతో ఇన్నోవా కారును ఢీ కొట్టి వెళ్లేందుకు యత్నం
- అవాక్కైన అటవీ అధికారులు



కొత్తగూడెం క్రైం, జనవరి 9 - (ప్రభాతవార్త):

"ఇదేమి విడ్డూరంరా సామీ... ఏదో బతుకుతారు... తమకు కూడా ఎంతోకొంత ఇస్తారులే అనుకొని అలుసిచ్చినందుకు ఏకంగా వారిపైనే దాడికి పాల్పడితే ఇంకెలా ఉంటుంది మరి... తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వారికి ఇదే శాస్తి జరుగుతుందని మన పెద్దోళ్లు చెప్పిన మాట అక్షరాలా నిజం అవుతుందని ఈ సంఘటనే చెప్తుంది..." ఈ సంఘటన గురించి విన్న వారంతా అవాక్కవక తప్పదు... ఎందుకంటే ముందు ఇసుక తోడుకోండి... మా జేబులు కూడా నింపండి అన్న అధికారులకు చుక్కెదురైందని చెప్పక తప్పదు... ముందు అలుసివ్వడం, అటవీ అధికారుల జుట్టును ఇసుకాసురుల చేతికి ఇవ్వడంతో వారు ఇదే అదునుగా భావించి ఏకంగా తమకు సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులపైనే దాడికి పాల్పడ్డారు... ఇప్పుడు ఈ సంఘటన జిలాలన వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది... ఈ దాడిలో ఆరుగురు సిబ్బందికి తృటిలో ప్రాణాపాయం తప్పింది... జిల్లాలోని టేకులపల్లి మండలంలో ఈ సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు అటవీశాఖ రేంజ్ పరిధిలో అనిశెట్టిపల్లి సమీపంలో ఉన్న ముర్రేడువాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా టేకులపల్లి పోలీస్ స్టేషన్ రహదారి మీదుగా ఇల్లెందు ప్రాంతానికి రాత్రి వేళల్లో యధేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు అటవీ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించి ఇల్లెందు డివిజన్ పరిధిలోని రోజుకొక ఎఫ్ఆర్‌వో, సిబ్బందితో రాత్రి వేళలో నిఘా పెట్టినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారుల వాహనాలను పసిగడుతుండటంతో వ్యక్తిగత ప్రైవేట్ వాహనాల్లో అటవీశాఖ అధికారులు నిఘాను తీవ్రతరం చేశారు. మంగళవారం తెల్లవారు జామున 5 గంటలకు టేకులపల్లి మండలం సాయన్నపల్లి ప్రాంతంలో రెండు ఇసుక టాక్టర్లను, ఇన్నోవా కారుతో ఒక ఎఫ్ఆర్‌వో, ఐదుగురు సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ఇన్నోవా కారును ఢీ కొట్టి ఇసుక ట్రాక్టర్లు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ ఘటనలో అటవీశాఖ అధికారులకు ప్రమాదం తప్పగా ఇన్నోవా కారు దెబ్బతింది. అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఇల్లెందు అటవీ డిపోకు తరలించారు. కొన్ని రోజులుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదన్న సమాచారంతో నిఘా తీవ్రతరం చేసిన అందులో భాగంగా వచ్చిన సమాచారంతో కొమరారం ఎఫ్ఆర్‌వో మరి కొంతమంది సిబ్బంది ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవాలని ప్రయత్నించగా ఒక ట్రాక్టర్ తప్పించుకునే క్రమంలో రివర్స్ తిప్పుతూ అటవీశాఖ కారును ఢీ కొట్టింది. అప్రమత్తమైన సిబ్బంది రెండు ఇసుక ట్రాక్టర్లు ఇసుకను దంపు చేసి వెళ్తున్న మరో ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఈ ఘటనపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

- అనధికారిక ఇసుక ర్యాంపు నిర్వహణ

ఇసుక యధేచ్ఛగా తరలిస్తున్నారు... ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది.. కాపాడండి అంటూ ప్రజలు ఎంత చెప్పినా పట్టించుకోని అధికారులు... తీరా తమపై పడేసరికి ఆ నొప్పి ఏంటో తెలిసిందా అంటూ అటవీ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇసుక ర్యాంపులను ప్రభుత్వం నిర్వహించాలి, లేదా ఏజెన్సీ ప్రాంత వాసుల ఆధ్వర్యంలో ఉండాలి... కానీ అసలు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్డర్స్ రాకుండానే ఈ ర్యాంపును ఎవరు నిర్వహిస్తున్నారు... గుట్టు చప్పుడు కాకుండా ర్యాంపును నిర్వహిస్తుంది ఎవరు... అయినా ఇన్ని రోజులుగా ఇసుక మాఫియా జరుగుతుంటే అధికారులు ఇప్పుడు నిద్ర లేచారా... ఇన్ని రోజులుగా ఇసుక యధేచ్ఛగా తరలిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా మామూళ్లు ఇచ్చిన వారు ఇప్పుడు అటవీ అధికారులకు మామూళ్లు ఇవ్వకపోవడం వల్లనే ఇలా దాడికి పాల్పడ్డారా... లేదా బేరం కుదరకపోవడంతో అడ్డుకునే ప్రయత్నం చేసి ఉంటారా అంటూ పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిగా మారి ఇసుక మాఫియాను కట్టడి చేయాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు ఏర్పాటు

చంద్రుగొండ, జనవరి 9 - (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు కోరారు. చంద్రుగొండ మండలం మద్దుకూరు, గుర్రాయిగూడెం గ్రామాల్లో మా సంకల్పం వికసిత భారతం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. సర్పంచ్ వినోద్, ఎస్‌బీహెచ్ మేనేజర్ రఘురాం, ఐకేపీ ఏపీఎం సంతోష్, నవీన్, పవన్ పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన మ్యూజిక్ డైరెక్టర్

ములకలపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ములకలపల్లి అంబేద్కర్‌నగర్‌లో మ్యూజిక్ డైరెక్టర్ గంటా రమేష్ మంగళవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో వృద్ధులు ఇబ్బందులు పడకూడదని నిరుపేద వృద్ధులకు దుప్పట్లు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: కొత్వాల

పాల్వంచ, జనవరి 9 - (ప్రభాతవార్త):

పాల్వంచ మున్సిపాలిటీలో పారిశుధ్యం, పరిశుభ్రతకై నిరంతరం పరిశ్రమిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ ఆటో కార్మికులు విధులను బహిష్కరించిన సందర్భంగా కొత్వాల అక్కడకు వెళ్లి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ స్వామితో మాట్లాడి కార్మికులకు నేరుగా మున్సిపాలిటీ ద్వారానే జీతాలు ఇవ్వాలన్నారు. వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేసి డంపింగ్ యార్డులకు రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, ప్రవీన్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, దొడ్డా రవి, దారా చిరంజీవి, వజ్జల రాము పాల్గొన్నారు.



# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## - కార్మికులకు అండగా సీపీఐ

కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:

పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో రైల్వే కార్మిక యూనియన్ (ఏసీఆర్ఎంయూ) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు పర్చిన కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలని రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల దీక్షకు మద్దతు తెలిపారు. కొత్త పెన్షన్ విధానం వల్ల రైల్వే కార్మికులు వారికి రావాల్సిన రాయితీలను కోల్పోతున్నారని అన్నారు. దేశంలో అతిపెద్ద సంస్థ ఈ సంస్థలో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థలో రైల్వే ద్వారా ఆదాయం భారీగా సమకూరుతుందని అన్నారు. కార్మికులకు



రావాల్సిన రాయితీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, సికింద్రాబాద్ డివిజినల్ ప్రెసిడెంట్ ఖాజాబాబా, కోలా వెంకటేశ్వర్లు, బస్వారి పుల్లయ్య, ఓంకుమార్, పవన్, రామారావు, రవిరాజ్, నవీన్, రవితేజ, నాగరాజు, గోపాలరావు, లక్ష్మణ్, శంకర్‌లు పాల్గొన్నారు.




## ఆదివాసీలకు న్యాయం చేయాలి

చుంచుపల్లి, జనవరి 9 - ప్రభాతవార్త:



మండలంలోని గరిమెళ్లపాడు ఆదివాసీ గిరిజనులు గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వ భూమిలో గుడిసెలు నిర్మాణం వేసుకొని ఉన్న వాటిని పరిశీలించేందుకు కొత్తగూడెం ఆర్డీవో శిరీష, రెవెన్యూ అధికారులు మంగళవారం వచ్చారు. ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వవాసం రామకృష్ణ దొర పాల్గొని ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. తమ దగ్గర ఉన్న ఆధారాలు కోర్టు కేసులు వివరాలు అన్నింటిని ఆర్డీవోకు చూపించారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలో ఈ భూమిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు, సమ్మక్క, జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, ఆదివాసీ ఐకాస మహిళ కార్యదర్శి కుంజ దుర్గ, పూనెం రఘు పాల్గొన్నారు.

## మహాసభ క్యాలెండర్లను ఆవిష్కరించిన పెండ్యాల

జూలూరుపాడు, జనవరి 9 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య వమాసభ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం జూలూరుపాడులో పట్టణ అధ్యక్షుడు ఉడత వేణుగోపాలరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతీ ఏటా మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను ఈ ఏడాది కూడా మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏరానపటు చేసి ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. తొండపు నాగమణి, కొదుమూరి కోటేశ్వరరావు, పెండ్యాల కృష్ణమూర్తి, పెండ్యాల రాము, వందనపు కమలాకర్‌రావు, పెండ్యాల ప్రసాదరావు, ఉడతా వినయ్ కుమార్, కొదుమూరి భాను ప్రకాష్, ఉడత పూర్ణచందర్‌రావు, చీమకుర్తి సుధాకర్, పెండ్యాల నరేష్, చిట్లూరి జవహర్, వందనకు సుబ్బు పాల్గొన్నారు.



## ఎస్పీని సన్మానించిన టీవీపీఎస్ నాయకులు

కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:

నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజును మంగళవారం ఆయన కార్యాలయంలో టీవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్లీ పోలీస్ అనే మాటకు నిలువెత్తు నిదర్శనం రోహిత్ సార్ అని కొనియాడారు. ఈ సందర్భంగా శాలువ కప్పి సత్కరించారు. కరోనా మొదటి, రెండవ దఫ లాక్‌డౌనర్‌లో కొత్తగూడెం ప్రజలకు వారు చేసిన సేవలు వెలకట్టలేనివని, ఫ్రెంబ్లీ పోలీస్ అనే మాటకు ఆయన నిలువెత్తు నిదర్శనం, అని, రాబోయే రోజుల్లో వారి సేవలు జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాలతో పాటు దివ్యాంగులకు అందడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వరరావు, మేడీ ప్రవీణ్‌కుమార్, శైలజ, రఫీ, చాంద్‌పాషా, కరుణాకర్, యూసఫ్ పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:



సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బలరాంను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. నూతన భూగర్భగనులు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి కోల్ బెల్టు ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రరమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అద్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, వంగా వెంకట్, రమణమూర్తిలు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలకు కాంగ్రెస్ మద్దతు

కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:



నూతన పెన్షన్ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని రైల్వే ఉద్యోగులు చేస్తున్నటువంటి దీక్షకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పాల్గొని మాట్లాడుతూ... నూతన పెన్షన్ ప్రకారం ఉద్యోగి రిటైర్డ్ అయిన సమయంలో పెన్షన్ అతి తక్కువ వస్తుందని, కాబట్టి దాని ప్రకారం ఉద్యోగిపై ఆధారపడిన కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని, వెంటనే పాత విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల అర్జున్‌రావు, ఆంతోటి పాల్, రాజు, కుమార్, అష్ష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ

జూలూరుపాడు, జనవరి 9 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం సువిధ వికాస్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు వేమసాని వెంకటేశ్వర్లు, మన్మథరావులు మాట్లాడుతూ... సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ10 వేల విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్కే మీరా సాహెబ్, పద్మావతి, కృష్ణ, హరిలాల్, నాగేశ్వరరావు, పురుషోత్తం, విజయలక్ష్మి, రవికుమార్‌లు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, జనవరి 9 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన జూలూరుపాడులో ఉన్న ఉప మార్కెట్ యార్డును శాశ్వత వ్యవసాయ మార్కెట్‌గా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ మంగళవారం అఖిలపక్ష ఆధ్వరనయంలో కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. వ్యవసాయ శాఖ జేడీ, మార్కెట్ ఏడీలను సీపీఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావుకు ఇవ్వడం జరిగింది. ఏన్కూరు మారర్కెట్‌కు అనుసేంధానంగా ఉన్న జూలూరుపాడు ఉప మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా తక్షణమే ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ సమావేశంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, బానోత్ ధర్మ, వల్లోజి రమేష్, చలమల గోవిందు, తంబర్ల నరసారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 9 - ప్రభాతవార్త:

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి జీఎం బసవయ్య పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవిత రెడ్డి, కూరా శ్రీధర్, గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.



# మంత్రితో సమావేశమైన మండల నాయకులు

**- మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని వినతి**

**- వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మించి అన్నదాతలను ఆదుకుంటాం**

**- హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**చంద్రుగొండ, జనవరి 9 - ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధితో పాటు మండల అభివృద్ధిపై సమావేశమై అభివృద్ధిపై చర్చించారు. ఇందులోనే భాగంగానే మండల అభివృద్ధిపై గత బీఆర్ఎస్ పాలనలో వెంగళరావు ప్రాజెక్టు ఆయకట్టు కింద బీడు బారిన భూమలున్ని పంట పొలాలుగా మారుస్తామని, గత కొన్ని సంవత్సరాలుగా వెంగళరావు ప్రాజెక్టు అలుగు గండిపడి ప్రాజెక్టు కింద ఉన్న వేల ఎకరాల మాగాణి భూమి అంతా బీడుమారిపోయి సంవత్సరాలు గడుస్తున్న గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు ప్రాజెక్టు అలుగు నిర్మాణం చేపట్టాలని అధికారులకు కలెక్టర్లకు అప్పటి ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ సీఎం కేసీఆర్ ఎన్ని ప్రలిపాదనలు పంపించిన ప్రతిపాదలన్ని బుట్టదాఖలై అన్నదాతల వేల ఎకరాల భూములు బీడు భూములుగా మిగిలిపోయాయి. అలాంటి పెండింగ్ పనులన్నీ మండలాల్లో ఎన్ని ఉన్నా అన్ని పూర్తి చేసి మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలని మండల సీనియర్ నాయకులు పలువురు భాగ్యనగర్‌లో మంత్రితో చర్చించినట్లు మండల నాయకులు తెలిపారు. అందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గంతో పాటు చంద్రుగొండ మండలాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సుమారు రూ.30 కోట్లకు పైగా ఖర్చు అవుతున్నట్లు అధికారులు తెలపడంతో అయినా పర్వాలేదని, పూర్తి నివేదిక అందించి వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం చేపట్టేందుకు నిధులు వెచ్చించి బీడు భూములుగా మారిన భూములన్ని సస్యశ్యామలంగా మార్చి అన్నదాతల ముఖంలో ఆనందం నింపుతామంటూ హామీ ఇచ్చారంటూ మండల నాయకులు తెలిపారు. భాగ్యనగరం వెళ్లిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, శివప్రసాద్, చలపతిరావు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు పరస వెంకట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ల వెనుకభాగాన రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

**- జిల్లా ఎస్పీ రోహత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జనవరి 9 - ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహత్‌రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ముఖ్యంగా ట్రాక్టర్ల యజమానులు ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించి వెనుక నుంచి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియమకాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రజాపాలన దరఖాస్తుదారులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎవరైనా బ్యాంకు, వోటీపీలు అడిగితే ఇవ్వద్దు**

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :** అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న వారికి ఎవరైనా బ్యాంకు వివరాల, వోటీపీ అడిగితే ఇవ్వద్దని, ఆరు గ్యారంటీల ధరఖాస్తుదారులకు సైబర్ మోసగాళ్ల ఫోన్ చేస్తున్నారని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు ఎవరూ ప్రజాపాలన లబ్ధిదారులకు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, వోటీపీ అడగరని గుర్తుంచుకోవాలన్నారు. ఎవరైనా ఫోన్ చేస్తే డయిల్ 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాల ధరఖాస్తుదారులు సైబర్ మోసగాళ్ల ఫోన్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల ఫోన్ చేస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు, స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ విధానాలని ప్రశ్నించే గొంతుకగా సీపీఐ



**- యూనియన్ కొమరయ్య, శేషగిరిరావు అవలంభించిన విధానాలు మాకు ఆదర్శం**

**- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:** ప్రభుత్వ విధానాలని ప్రశ్నించే గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడు ఉంటుందని, పేదల సమస్యల పరిష్కారం కోసం ఎర్ర జెండా పనిచేస్తుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యలు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... యూనియన్ కొమరయ్య, శేషగిరిరావు అవలంభించిన విధానాలు మాకు ఆదర్శం అని, ప్రతి శ్రమ జీవి వెనుక ఎర్రజెండా పనిచేస్తుందని, బొగ్గు బావులు తగ్గుతున్నాయని, కొత్త బొగ్గు గనుల కోసం కృషి చేస్తానని అన్నారు. ఆగిపోయిన టూరిజం హోటల్ పూర్తి చేస్తామని, పేద జర్నలిస్టుకు ఇంటి స్థలం, ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం ప్రణాళికా బద్దంగా పనిచేస్తానని అన్నారు. ఎంతోకాలంగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, త్వరలోనే పరిష్కరిస్తానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, రాజ్‌కుమార్, వంగా వెంకట్, వీరస్వామి, కృష్ణమూర్తి, చంద్రగిరి శ్రీనివాసరావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, దుర్గారాశి వెంకన్న పాల్గొన్నారు.

# ఆరుగురు వ్యాపారులకు జరిమానా

**-నయా దోపిడీ**

**-తూనికల కొలతల శాఖ ఎక్కడ ?**

**-కొరవడిన తనిఖీలు ...కథనానికి కదిలిన యంత్రాంగం**

**-చర్లలో విస్తృతదాడులు**

**-వార్త ఎఫెక్ట్**

**-తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు, కేసులు నమోదు చేస్తాం**

**-జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి కే.మనోహార్**

**చర్ల ప్రభాతవార్త :** మన్యం ప్రాంతంలో అక్రమ ధనార్జనే ధ్యేయంగా అమాయక ఆదివాసీలు పండించిన వరి, పత్తి, మిర్చి పంటలు అమ్ముకునే క్రమంలో తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న దళారీ వ్యాపారులపై సోమవారం వార్త పత్రికల్లో నయా దోపిడి తూనికల కొలతలు (వెయిట్స్ మెజర్స్



మెంట్స్) శాఖ అధికారులు స్పందించారు. మంగళవారం ఆ శాఖ జిల్లా అధికారి నేతృత్వంలో చర్లలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్స్ షాప్స్‌లో రైతుల స్వప్రయోజనాల దృష్ట్యా ఉండాల్సిన కాంటాలు లేకపోవడంతో మూడు ఫెర్టిలైజర్ షాపులకు ముగ్గురు వ్యాపారులకు ఒక్కో షాపుకు రూ.5వేల చొప్పున జరిమానా విధించారు. అనంతరం పెట్రోబంక్, మరి కొన్ని వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆ శాఖ జిల్లా అధికారి మనోహార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. మంగళవారం కావడంతో ఎక్కువ షాపులు మూసి ఉన్నాయని, ఆరుగురికి రూ.20వేలు జరిమానా విధించడం జరిగిందని అన్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడే వ్యాపారులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫెర్టిలైజర్ వ్యాపారులు తప్పనిసరిగా వారి షాపుల్లో కాంటా అందుబాటులో ఉంచాలని అన్నారు. వ్యాపారులు విధిగా కాంటా షీల్ ఎప్పటికప్పుడు వేయించాలని లేనిపక్షంలో ఇబ్బందులు తప్పవన్నారు. ధాన్యం, మిర్చి, పత్తి వ్యాపారులు ఎవరైనా మోసాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు

**- ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 9 - ప్రభాతవార్త:** క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాల ప్రతిభను మెరుగుపర్చవచ్చని, వారి ఉజ్వల భవిష్యత్తుకు సైతం అది నాంది పలుకుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని మేషన్ కాలనీ గ్రౌండ్‌లో జరిగిన గెట్ టూ గెదర్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్ బహుమతి ప్రధానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పుష్పా 11, యంగ్‌స్టార్స్ 11, చంటి 11, ఏసీసీ11, ఎస్సీసీఎల్ 11, ఆర్గనైజర్స్ 11 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఏసీసీ 11 జట్టుపై యంగ్‌స్టార్స్ 11 జట్టు ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు పుష్పరాజ్, దుష్యంత్, రాజు, మిత్రబృందం పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థలేని సమాజాన్ని నిర్మిద్దాం

### ఆపరేషన్ స్మైల్ అవగాహనలో వక్తలు





**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 09:**
బాలకార్మిక వ్యవస్థలేని సమాజాన్ని నిర్మిద్దామని, ఆపరేషన్ స్మైల్ అవగాహన సదస్సులో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఖానాపురం యుపిహెచ్ కాలనీ బాలాజీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వారి ఆధ్వర్యంలోసురక్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ బాలలంతా నిత్యం పాఠశాలకు వెళ్ళి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతిఏటా జనవరిలో నిర్వహిస్తున్న ఆనవాయితీని పురస్కరించుకొని బాలలను వెట్టిచాకిరీ మురికి కూపాల్లోంచి సంరక్షించి తద్వారా విముక్తి అనంతరం పాఠశాలలో చేర్పించి తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు అప్పగించడం జరుగుతుందన్నారు. మానవ అక్రమ రవాణా అత్యంత హేయమైన చర్యని మన చుట్టూనే వుంటూ మనల్ని గమనిస్తు మాయమాటలు చెప్పి జీవితాలను నాశనం చేయటానికి పొంచి ఉంటారని అలాంటి వాళ్లపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన లైంగిక హింస, అక్రమ రవాణా అరికట్టి 2030 నాటికల్లా బాలలందరిచేత బాల్య వివాహాలు చేసుకోమని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ 10 యస్సై యాకూబ్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు, ఎయిడ్ సంస్థ కో ఆర్డినేటర్ కొప్పవరపు శ్రీనివాస్ ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగమణి, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, సతీష్, సుజాత, హెట్‌యమ్, అంగన్‌వాడీ వర్కర్లు , పిఇటీలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆపరేటర్‌ల పనితీరును పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్స్ డేటా ఎలా ఎంటర్ చేస్తున్నారనేది రాండంగా కొంతమంది ఆపరేటర్ల దగ్గరికి వెళ్లి కమిషనర్ స్వయంగా పరిశీలించడం జరిగింది. డాటా నమోదు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని, డాటా ఎంట్రీ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నా అడిగి తెలుసుకొని ఎంట్రీ చేయాలని అన్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు. డాటా ఎంట్రీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లందరూ ఒక ఫామ్‌ని ఒకసారే ఎంటర్ చేయాలని, ఆ ఫామ్ నెంబర్ దానిపైన రాసి ఉంచాలని చెప్పడం జరిగింది. అంతే ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కి ఎన్ని ఫామ్స్ ఇస్తున్నారు, అన్ని ఫార్మ్స్ వాళ్ళ లాగిన్‌లో ఎంట్రీ ఆయా లేదా ఎక్కువ ఎంటర్ అయ్యాయా తక్కువ ఎంటర్ అయ్యే అనేది సంబంధిత అధికారులను పరిశీలించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ డేటా ఎంట్రీ నమోదు కార్యక్రమంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఖచ్చితంగా ఫామ్‌లో నింపినటువంటి ఇన్ఫర్మేషన్ ఎంటర్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది.



### గుజరాత్ బీజేపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగంపై

## సుప్రీం కోర్టు తీర్పు ప్రశంసనీయం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సీపీఐ(ఎంఎల్) ప్రజాప్రంధా, పీసీసీ సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్ పార్టీల తరపున సుప్రీం కోర్టు ఇచ్చిన ప్రశంసనీయమైన తీర్పును హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని సోమ రంగారావు(పోటు రంగారావు) అన్నారు. కేంద్ర ప్రభుత్వ హోం శాఖ మద్దతుతో గుజరాత్ ప్రభుత్వం పదకొండు మంది రేపిస్టులకు, హంతకులకు మంజూరు చేసిన అకాల, చట్టవిరుద్ధమైన విడుదలను సుప్రీం కోర్టు కొట్టివేసిందని, బిల్కిస్ బానో కేసులో ఈ రేపిస్టులకు మహారాష్ట్ర హై కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ నేరస్థులను కాపాడటంలో కేవలం గుజరాత్ బీజేపీ ప్రభుత్వమే కాదు కేంద్ర ప్రభుత్వ హోం శాఖ కూడా చురుకైన పాత్ర పోషించింది. ఈ తీర్పులో గుజారత్ ప్రభుత్వం నేరుస్థులకు సహకరించచే సహజ ధోరణిని, నిర్లక్ష్య వైఖరిని సుప్రీం కోర్టు ఖచ్చితమైన ఆధారాలనుగుణంగా ఖండించడం పూర్తిగా హర్షించదగిందని అన్నారు. ఈ కేసు పూర్వాపరాలను గమనిస్తే సంఘపరివార్ మనువాద దృక్పధం, ముఖ్యంగా వారి నారీశక్తి నినాదాల డొల్లతనాన్ని బహిర్గతం చేస్తాయన్నారు. బిల్కిస్ బానో, ఆమె శ్రేయోభిలాషులు జరిపిన రెండు దశాబ్దాల అలుపెరగని వీరోచిత పోరాట విజయం ఇదని, దేశ మహిళల సమిష్టి పోరాట విజయం అని, అదే సమయంలో ఇది ఫాసిస్టు హిందూత్వ శక్తులకు గట్టిదెబ్బ అని, ఆదర్శప్రాయమైన బిల్కిస్ బానోకు, ఇటువంటి వీరోచిత పోరాటాలకు మద్దతుగా మన దేశంలోని అభ్యుదయ, లౌకిక శక్తులు తమ గళాన్ని విప్పాలని మూడు పార్టీలు పిలుపునిచ్చాయని అన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
నగరంలో 2024 గొప్ప నూతన సంవత్సర క్యాలెండర్‌లను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అందరూ కలిసిమెలిసిగా ఉండి ఒకే మాట మీద నిలబడి గౌడ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు గుడుద శ్రీనివాస్ గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వడ్డబోయిన నరసరావు గౌడ్, గౌడ సంఘ పెద్దలు బోడపట్ల వెంకన్న గౌడ్, గోపా ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, గడ్డం రాజశేఖర్ గౌడ్, మధు గౌడ్, జనార్ధన్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటాద్రి గౌడ్, గోపా కన్వీనర్ మార్గము లింగయ్య గౌడ్, అడ్వకేట్ విహెచ్పి నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.






## ఒడిశా వలస కూలీల పిల్లల గుర్తింపు

### ఇటుక బట్టీ కేంద్రాల్లో 13 మంది

**క్రైమ్ ఖమ్మం, జనవరి 09:**
ఒడిశా రాష్ట్రం నుంచి వలస కూలీలుగా వచ్చిన తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఇటుక బట్టీల తయారీ కేంద్రాలవద్ద 13 మందిని గుర్తించి బడి ఈడు పిల్లలను సమీపంలోని అంగన్‌వాడీ ప్రాథమిక పాఠశాలలకు తరలించి నమోదు చేయించారు. కోటీనారాయణపురం ఇటుక బట్టీల ప్రాంతాన్ని ఆపరేషన్ స్మైల్ 10 బృందం, పోలీస్ శాఖ స్వంచ్ఛంద సంస్థ సహకారంతో ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులు బట్టీల్లో ఉపాధికోసం వెళ్తున్న క్రమంలో పిల్లలు బడి ఎలావుంటదో తెలియని వారికి విద్యా హక్కు చట్టం క్రింద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ బృందం సభ్యులు బాలల్ని వారి తల్లిదండ్రులని వెంటపెట్టుకొని అధ్యపకులతో మాట్లాడి పాఠశాలలో చేర్పించిన అనంతరం ప్రభుత్వ ఉచిత పథకాలు వీరికి కూడా అందిస్తామని ఒప్పుకోవడం జరిగిందని టీమ్ ఇన్‌చార్జ్ యస్సై యండి యాకూబ్ తెలిపారు. ఈ నెలాఖరు వరకు ప్రతాష్టాత్మకంగా వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ప్రోగ్రామ్ పై ఏదైనా సమాచారం ఉన్న ఎడల డయల్ 100, లేదా 1098 లేని ఎడల 18001027222 నంబరుకు ఫోన్ చేసి తెలపాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఎహచ్‌టియు నరసింహారావు చైల్డ్ లైన్ ఎస్‌వో గురుమూర్తి పోలీస్ సిబ్బంది రమాదేవి, శ్రీనివాసరావు, సతీష్, చిన్నా, సభ్యులు రాజు, స్రవంతి పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య ఆహ్వాన పత్రాలు పంపిణీ

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 09:**





అయోధ్య రామ మందిర విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం టియన్‌జీవోస్ ఎంప్లాయిస్ కాలనీలో మహిళా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రాలు, అక్షింతలు, కుంకుమ అందచేశారు. ఈ నెల 22వ తేదీన జరగనున్న ప్రతిష్ట సందర్భంగా తుదిమెరుగులు దిద్దుకుంటున్న తరుణంలో మహిళలు బృందాలుగా ఇంటింటా సందర్శించి అయోధ్యనుంచి వచ్చినటువంటి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాముడు అయోధ్యలోనే కాకుండా ప్రతి ఇంటిలో ఉంటాడని వివరించారు. ఇంటింటా రామనామం , ప్రతి ఇంటిపై రామనామం రాయడం జరుగుతుందని ఈ పవిత్ర కార్యమ్రాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. అయోధ్య నగరంకు రాలేని వారు ఈ నెల 22వ తేదీన వారి ఇంట్లో పూజలు చేసి అక్షింతలు తలమీద వేసుకొని కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోలా నిర్మల, రాధ, కవిత, నీలిమ, జ్ఞానాదేవి, మల్లేశ్వరి, చిట్టెమ్మ, రజనీ, సుశీల, అనిత కాలనీ మహిళలు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ జయశంకర్‌సార్ స్టేడియం నందు ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు నిర్వహించిన అధికారుల ఇంటర్ రీజినల్ క్రికెట్ టోర్నిలో మణుగూరు–కొత్తగూడెం ఏరియా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రన్నర్‌గా నిలిచినందుకు వారికి మంగళవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, డీజీఎం(పర్స నల్) సలగల రమేష్, సర్వే ఆఫీసర్ శ్రీనివాసులు తదితరులు పల్గొన్నారు.

## సింగరేణి హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వైద్య ఆరోగ్య విభాగం, సింగరేణి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మారుమూల గ్రామం బుగ్గలోని ప్రభుత్వ పాఠశాల నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. మణుగూరు ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎస్.రవికుమార్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డాక్టర్ స్పందన, వైద్య సిబ్బంది వనిజ, కృష్ణవేణి, శ్రీకాంత్, సేవా సమితి కో–ఆర్డినేటర్ వెంకటమారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ కంటి వైద్య పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పగిడేరు గ్రామం నందు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టర్ సంజీవరావు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సుమారు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 45 మందికి కంటి చూపు సరిగా లేనందున కళ్లజోళ్లు అవసరమని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పగిడేరు సర్పంచు తాటి సావిత్రి, మాజీ సర్పంచ్ తాటి బిక్షం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, కె.చంద్రమోహన్, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ పార్కులో ఓపెన్ జిమ్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కు నందు నూతనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నారు. మణుగూరు ఏరియా కాలనీ వాసులు వ్యాయామం చేసుకునే వీలుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కు నందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరికరాలు తీసుకువచ్చి పనులు ప్రారంభించారు. ఆయా కాలనీల వాసులు ఉదయం, సాయంత్రం వేళలో వాకింగ్ చేసేందుకు పార్కుకు వస్తుంటారు. వాకింగ్ అనంతరం ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేసేలా అన్ని ఏర్పాట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ పర్యవేక్షణలో పరికరాలు అమర్చుతున్నారు. త్వరలో మణుగూరు ఏరియా సీఈఆర్ క్లబ్ నందు సుమారు రూ.12లక్షల వ్యయంతో మరో జిమ్ ఏర్పాటు కానున్నట్లు ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## ఈ నెల 13న ప్రజాభవన్ ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*

ఈ నెల 13న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు మణుగూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్) ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పాయం క్యాంపు ఆఫీసు నుండి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ట్రాక్టర్లకు స్టిక్కర్లు అంటిచండి రోడ్డు ప్రమాదాలు నివారించండి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగాంగా జిల్లా పోలీసుల ఆద్వర్యంలో వాహనదారులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారని కరకగూడెం ఎస్ఐ రాజారం విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా మండల పరిధిలోని ట్రాక్టర్ల యజమానులు ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించి వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానికానికి ఇంబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు..ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలను నడిపితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు..

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ : డిఈఓ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిదిలోని భట్టుపల్లి, కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత,పాఠశాలలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖఅధికారి ఎం వెంకటేశ్వర చారిమంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి,పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించటం జరిగింది. తొలిమెట్టు ఉన్నతి బోధనలో విద్యార్థులకు ఏ విధమైన బోధన జరుగుతుందో పరిశీలించారు. విద్యార్థులు చదవడం రాయడంలో మంచి పర్ఫామెన్స్ కనబర్చడంతో సంతృప్తి వ్యక్తం చేశారు ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ట్రాఫిక్ చలాన్ల రాయితీకి నేడు తుదిగడువు

*అశ్వాపురం,జనవరి09,ప్రభాతవార్త.*



రాష్ట్రప్రభుత్వం ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు ప్రకటించిన రాయితీ గడువు నేటితో (బుధవారం)ముగుస్తున్నట్లు సీఐ రవీందర్ తెలిపారు. ద్విచక్ర వాహనాలపై 80శాతం, భారీ వాహనాలతో పాటు 4చక్రాల వాహనాలకు 60శాతం రాయితీతో చెల్లించాలని అన్నారు. రాయితీ గడువు ముగిశాక వాహనాలపై వున్న పెనాల్టీని మొత్తం చెల్లించాల్సి వుంటుందని తెలిపారు. మీ సేవ కేంద్రాలలో ఆన్‌లైన్ యూపీఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చని అన్నారు. వాహనదారులు రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మండల సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతిపత్రం

*అశ్వాపురం,జనవరి09,ప్రభాతవార్త.*



అశ్వాపురం మండలంలోని పలు సమస్యలపై మంగళవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ మండల నాయకులు ఒరుగంటి రమేష్‌బాబు బూరెడ్డి వెంకటరెడ్డి తదితరులున్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**యాజమానులు, ప్రజలు సహకరించాలి**

**సిఐ శివప్రసాద్**

**ఎంపిఓ వెంకటేశ్వరరావు**

*పినపాక, జనవరి 09, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్, మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో వ్యాపారులు అక్రమించిన రహదారిని తిరిగి వినియోగించే కార్యక్రమంలో భాగంగా ఇ.బయ్యారం పోలీసులు, మండల పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా వ్యాపార యాజమానులకు నోటీసులు అందజేసి ప్రధాన రహదారి చివర నుంచి 20 అడుగుల ప్రదేశంలో ఎటువంటి వ్యాపారాలు నిర్వహించరాదని సూచించారు. బిటిపిఎస్‌కు సింగరేణి బొగ్గు తరలింపు వాహనాల రద్దీ నేపథ్యంలో అదేవిధంగా మేడారంలో రెండు నెలలు జరిగే జాతరనుద్దేశించి ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. వ్యాపార యాజమానులు పంచాయతీ వారు ఇచ్చిన 20 అడుగుల మార్కింగ్ వెలుపల ఉన్న షాపు బోర్డులు, ప్లెక్సీలు తొలగించాలని తెలిపారు. మణుగూరు నుంచి ఏటూరు నాగారం, హన్మకొండ, హైదరాబాద్ వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లా అధికారుల ఆదేశానుసారం ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యల్లో భాగంగా రోడ్డు మార్కింగ్ పనులు చేపట్టామన్నారు. ఈ విస్తరణ పనులకు స్థానిక దుకాణదారులు, ప్రజలు సహకరించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగిస్తామని పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, స్థానిక గ్రామ కార్యదర్శి జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ బాషా సేవలు మరువలేనివి



కామేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం నెమలిపురి మాజీ సర్పంచ్ దారావత్ బాషా సేవలు మరువలేనివని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ అన్నారు. బాషా ద్వితీయ వర్ధంతి సందర్భంగా బాషా సతీమణి నాగలక్ష్మీ, కుమారుడు ఈశ్వర్, కుమార్తె లక్ష్మీప్రసన్నల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాషా విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. అదే విధంగా ఆయన జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ బాషా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత విశ్వాసంతో క్రమశిక్షణతో పనిచేసి సర్పంచ్ స్థాయికి ఎదిగి ప్రజలకు, పార్టీకి, గ్రామానికి ఎనలేని విధంగా సేవలందించారన్నారు. వారి సతీమణి నాగలక్ష్మీ కూడా ఎంపీటీసీగా సమర్ధవంతంగా పనిచేశారని సమగ్ర అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. బాషా మృతి తీరని లోటని వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. బాషా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సేవలను కొనియాడారు. బాషా ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, పుల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, మద్దినేని రమేష్‌బాబు, మాజీ ఎంపీపీలు జర్పుల లక్ష్మణ్‌నాయక్, మాలోత్ సరిరామ్ నాయక్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్‌లు విజయమోహన్, కిన్నెర నాగయ్య, దారావత్ బాలు, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, బీసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, ప్రేమ్‌కుమార్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ గుండ్ల రమేష్, నల్లమోతు వెంకట నర్సయ్య, దొడ్డ వేణు, బి. అనురాధ, వినోద్ తదితరు లు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ముమ్మర ప్రచారం



కామేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, రుక్కితండ గ్రామాల్లో హమారా సంకల్ప్ విక్షిత్ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డాక్టర్‌నెల్లూరి చందన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఆట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాల సంతృప్తిని సాధించడానికి ఔట్‌రీచ్ కార్యకలాపాల ద్వారా అవగాహన పెంచడానికి ప్రచారం చేయడం జరిగింది. వివిధ పథకాల కింద అర్హులైనప్పటికి ఇప్పటి వరకు ప్రయోజనం పొందని బలహీన వర్గాలను చేరుకోవడం సమాచార వ్యాప్తి, పథకాలపై అవగాహన కల్పించడం పౌరుల నుండి నేర్చుకోవడం వారి వ్యక్తిగత కథనాలు/అనుభవ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పరస్పర చర్య యాత్రలో నిర్ధారించబడిన వివరాల ద్వారా సంభావ్య లబ్ధిదారుల నమోదు భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల / విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సంస్థల చురుకైన ప్రమేయంతో మొత్తం ప్రభుత్వ విధానాన్ని అవలంబించడం ద్వారా ఈ ప్రచారం చేపట్టబడుతోంది. పౌరులు లబ్ది పొందడానికి విక్షిత్ భారత్ యొక్క దృక్కోణాన్ని సాకారం చేసుకోవడానికై విషయం వికసత్ భారత్ సంకల్ప యాత్ర గురించి దానిలో హెల్త్‌కు సంబంధించిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ విన్న సెంటర్స్ గురించి తద్వారా చేసే పరీక్షలు సికిల్ సెంటర్ టీబీ శాంపుల్ కలెక్షన్ ఇవన్నీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో బి. దూప్‌సింగ్, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, సీసీ కటికోల వీరభద్రం, పంచాయితీ కార్యదర్శి జి. నెహ్రూ, భూక్యా నాగేంద్రబాబునాయక్, ఆరోగ్యమిత్ర రమాదేవి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతో నేర నియంత్రణ



త్రిపురారం, జనవరి 9 (ప్రభాతవార్త):
శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల బాధ్యతని, అందుకు ప్రజా భాగస్వామ్యంతోనే నేర నియంత్రణ సాధ్యమని మిర్యాలగూడ డిఎస్‌పి పి. వెంకటగిరి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయ పరిధిలోని పోలీస్‌స్టేషన్లను తరచూ తనిఖీలు చేస్తూ కేసు నమోదు, పరిశీలన, విచారణ, తీసుకున్న చర్యలు బాధితులకు జరుగుతున్న న్యాయం తదితర అంశాలపై స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ అనురిస్తున్న పద్దతులు, చట్టపరిరక్షణలో తీసుకుంటున్న చర్యలను తదితర అంశాలను తెలుసుకోవడంతో పాటు రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. పోలీస్‌శాఖ పనితీరుపై ప్రజల్లో నమ్మకం, సదుద్దేశం కలిగేలా వ్యవహరించాలన్నారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలంతా సహకరించాలన్నారు. ఒక సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని, అదే స్ఫూర్తితో స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల, దాతల సహకారంతో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా సహకరించాలన్నారు. ఆయన వెంట హాలియా పోలీస్ వలయాధికారి గాంధీనాయక్, ఎస్ఐ కైకూరి వీరశేఖర్, ఎఎస్ఐ రామయ్య, డిఎస్‌పి రైటర్ కె. లక్ష్మణ్‌యాదవ్‌లున్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కిషన్‌నాయక్



మిర్యాలగూడ, జనవరి 9 (ప్రభాతవార్త):
దామరచర్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ధనావత్ కిషన్‌నాయక్‌ను నియమిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) సమక్షంలో నియామకపత్రాన్ని అందజేశారు. దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కిషన్‌నాయక్ ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే బిఎల్‌ఆర్, వీర్లపాలెం సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, మండల పార్టీ నాయకులు గాలం వెంకన్నయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నాగునాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవకు మారుపేరు వాసవిక్లబ్

### -సేవా దాతృత్వానికి నిదర్శనం ఆర్యవైశ్యులు

మరిపెడ, జనవరి9, (ప్రభాతవార్త)
సేవకు మారుపేరు వాసవిక్లబ్ అని, వాసవిక్లబ్ వారు సమాజానికి చేసే సేవలు శాశ్వతంగా నిలిచేలా ఉండాలని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ దొడ్డ మోహన్‌రావు, రాష్ట్ర ఐకా ఛైర్మన్ మచ్చ శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని వాసవిక్లబ్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాసవిక్లబ్ మండల అధ్యక్షులుగా గరెపెల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఉల్లి విజయ్‌కుమార్, కోశాధికారిగా వంగవీటి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా గరెపెల్లి నగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణా స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జన్మాంతం సేవకు నిదర్శనం ఆర్యవైశ్యులు అని, సమాజానికి ఏం చేశామని ఆలోచించకుండా ఏం చేయాలని ఆలోచించే వారే ఆర్యవైశ్యులు అన్నారు. సేవ చేయడం ఆర్యవైశ్యుల బాధ్యత అని వాసవిమాత ఆశీస్సులు నూతన కమిటీపై ఉంటాయన్నారు. నూతన కార్యవర్గం నూతన ఆలోచనలతో సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్లాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు సేవలందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించాలని కోరారు.




## వేతనాల కోసం మున్సిపల్ కార్మికుల ఆందోళన



ఇల్లందు అర్బన్, జనవరి, (ప్రభాతవార్త)9:
గడిచిన మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం మున్సిపల్ కార్యాలయంఎదుట ధర్నాకు దిగారు. మూడు నెలలుగా వేతనాలు లేక కుటుంబం గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కుటుంబ పోషణ భారంగ మారిందని కార్మికులువాపోయ్యారు. వేతనాలు చెల్లించే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకోని కుర్చున్నారు. వీరికి ఇఫ్టూ, సీఐటీయు సంఘాలు మద్దతుగా నిలిచాయి. చివరికికార్మికుల, కార్మిక సంఘాలతో మున్సిపల్ కమిషనర్ చర్చలు జరిపారు. మూడు నెల వేతనాల్లో ఒక వేతనం తక్షణమే చెల్లిస్తామని, రెండో వేతనం జనవరి 20వతేదిన చెల్లిస్తామని హామి ఇవ్వటంతో కార్మికులు అందరు అంగీకరించి ఆందోళన విరమించారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపినవారిలో ఇఫ్టూ, సీఐటీయు నాయకులు మధుసుధన్‌రెడ్డి, యాకుబ్‌షావలి, ఎస్‌ఏ నబి, తాళ్ళూరి కృష్ణ, ఆర్ఎస్ బోస్, ఆలేటి కిరణ్‌లు ఉన్నారు.

## మహబుబాద్ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వండి



ఇల్లందు, అర్బన్, జనవరి, (ప్రభాతవార్త)9:
మహబుబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేసేందు తనకు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇల్లందు నియోజకవర్గ నాయకులు భూక్యచందర్ సింగ్ మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఇదిలా ఉండగ ప్రస్తుతం కొనసాగుతున్న సీపీఎస్ విధానాన్నిరద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలన్నారు. జీఓ నంబర్ 317ను రద్దు చేయాలని, ఏజెన్సీ డీఎస్‌సీని నిర్వహించాలని ఆయనను కోరారు. సీఎంను కలిసినవారిలో నాయకులు భూక్య ఈశ్వర్‌నాయక్, ఆరుణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందాలి

ఇల్లందు, అర్బన్, జనవరి, (ప్రభాతవార్త)9:



సింగరేణి సేవా సమితి ద్వార శిక్షణ పొందిన శిక్షకులు స్వయం ఉపాధి పొందాలని సేవాసమితి అధ్యక్షురాలు మినిన ఆనంద్ నాచించారు. మంగళవారంసేవా సమితి కేంద్రంలో శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె గత కొన్ని రోజులుగా వివిధ రకాల ఉత్ప త్తుల పై శిక్షణ పొందిన వారు రూపొందించిన, తయారు చేసిన ఉత్పత్తు లను పరిశీలించారు. వారు తయారు చేసిన ఉత్పత్తుల తీరును చూసి ఆనందం వ్యక్తం చేయ టంతోపాటు వారిని అభినందించారు. శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి కోసం ఈ శిక్షణను సద్వినయోగం చేసుకోవా లన్నారు. అనంతరం వారికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం పర్సన్ మోహన్‌రావు, సాయిస్వరూప్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఎస్పీ నాయకులు



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోహిత్‌రాజ్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బీఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు సమస్యలు ఎస్పీ దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందించినట్లు బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు కే.వీ.రమణ, గాడిద దామోదర్, ఇల్లందుల శేషు, సోడె వీరస్వామి, పాయం సింగరాజు, తదితరులు హాజరయ్యారు.

## శివశక్తులందరికి ధూపదీప నైవేద్యం పథకం అమలు చేయాలి



*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

శివశక్తులందరికి ధూప దీపం నైవేద్యం పథకం అమలు చేయాలని జగదాంబ మేడారం భద్రకాళి పూజారుల సంఘం వ్యవస్థాపకుడు వేల్పుల ప్రసాద్ రామ్లానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం భద్రాచలం పట్టణ శివారు గ్రామమైన ఎటపాక గ్రామంలోని భద్రకాళి అమ్మవారి సన్నిధిలో శివశక్తి, సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బంటు రాజు ఆధ్వర్యంలో జరిగిన సంఘ 5వ వార్షికోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివశక్తులు చర్ల ప్రసాద్, లచ్చిగూడెం చిరంజీవి, భద్రాచలం రాజీ, నందిగామ రాము, ఆర్.కొత్తగూడెం మహేష్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లాలో నిర్వహించే సమ్మక్క సారలమ్మల జాతరకు ప్రణాళికబద్ధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, రామగుండం మున్సిపాలిటీ, రెవెన్యూ, సమ్మక్క, సారలమ్మ బోర్డ్ మెంబర్లతో సమావేవం అయ్యారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మూడు ప్రాంతాలలో జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఎసిపి తులా శ్రీనివాస రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, గోదావరిఖని ఆర్టీసీ డిపో మెనేజర్ నాగభూషణం, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులున్నారు.

## ఉపాధ్యాయులపై పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిఇఓ

*పినపాక, జనవరి 09, ప్రభాతవార్త*

జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర చారి మంగళవారం మండలంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠవాల పోతురెడ్డిపల్లిలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఫిజయోథెరపీ క్యాంపును పరిశీలించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ పాఠశాలకు ప్రతిరోజు విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యూనిఫాం ధరించి వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ సీఎంఓ ఎస్‌కె.సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ ఆర్టీసీ డిపో ఉద్యోగస్తుల వనభోజనాలు



*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎం.డీ సజ్జనార్ ఆదేశాల మేరకు భద్రాచలం డిపో ఉద్యోస్తులు మంగళవారం వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామారావు మాట్లాడుతూ .. విధి నిర్వహణలో ఆర్టీసీ ఉద్యోగులు ఎంతో ఒత్తిడిలోనై



ఉంటారని, అట్టి ఉద్యోస్తులందరూ ఒక చోట కలిసి సరదాగా గడపాలనే ఉద్దేశ్యంతో యాజమాన్యం ఈ వనభోజనాలు ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే భద్రాచలం డిపో జనవరి 9వ తేదీ 1981న ప్రారంభించడం జరిగిందని అన్నారు. 42వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆనాడు ప్రారంభం రోజున విధుల్లో ఉన్న సీనియర్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగస్తులను సన్మానించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, మెకానికల్ ఫోర్మెన్స్ సూపర్‌వైజర్స్ కార్యక్రమ నిర్వహణ పాలుపంచుకున్నారు.

## ట్రాక్టర్ యజమానులు పోలీసు నిబంధనలను పాటించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఇటీవల కాలంలో ట్రాక్టర్ ట్రక్‌ను ఢీ కొని పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాక్టర్‌ల యజమానులు పోలీసు సూచనలు పాటించాలని దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో ట్రాక్టర్ యజమానులకు విజ్ఞప్తి చేశారు. ట్రాక్టర్ యజమానులు వారి యొక్క ట్రాక్టర్ టక్కు ఇంజన్‌లకు రేడియం స్టిక్కర్లు వెనుక బాగంలో అంటించాలని, ఇండికేటర్‌లు సరిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ట్రక్కులను రోడ్డు పక్కన నిలపరాదని దుమ్ముగూడెం సీఐ విజ్ఞప్తి చేశారు. ట్రాక్టర్ యజమానులతో పాటు పలు వాహనాల యజమానులు కూడా పోలీసు సూచనలను పాటించాలని, లేనిచో చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ట్రాక్టర్ ట్రక్కులను రోడ్డు పక్కన నిలపారని, వీటి వలన పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాలను నివారించేందుకు ట్రాక్టర్ యజమానులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కలవడం జరిగింది. మంగళవారం హైదరాబాద్‌లోని పొంగులేటి చాంబర్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి మంత్రిని కలిసి నియోజకవర్గ పరిస్థితులపై చర్చించారు. ఏజెన్సీ నియోజకవర్గం అయిన అశ్వారావుపేటను మైదాన ప్రాంత నియోజకవర్గాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇందుకు గాను వ్యవసాయం వృద్ధిపై, వాణిజ్య పంటల సాగుకై రైతులను చైతన్య పరచాలని, నియోజకవర్గంలో విద్యకు సంబంధించిన వివరాలు సేకరించాలని ఉపాధి కల్పనకు సంబంధించి చర్చించారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రాధాన్యత ఎక్కడా తగ్గదని కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలు తనకు తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారెతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, బత్తుల అంజి, పర్సా వెంకట్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బోజ్యా నాయక్, చిన్నంశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

*అశ్వారావుపేట/దమ్మపేట, జనవరి 9 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాక్టర్‌ల వెనుక భాగాన రేడియం స్టిక్కర్‌లు తప్పనిసరిగా ఉండాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌ల యజమానాలకు ఆదేశాలు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు వాహన దారులకు ఓ ప్రకటనలో అవగాహన కల్పించారు. ట్రాక్టర్‌ల ట్రక్కుల వెనుక బాగాన రేడియం స్టిక్కర్లను అంటించి వెనుక నుండి వచ్చే వాహన దారులకు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితి మీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవరించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా నడిపితే చర్యలు తప్పవని ప్రతీ ఒక్కరూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

## మండలంలో పర్యటించిన డిఎల్‌పిఓ

*అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:*

డిఎల్‌పిఓ రాజీవ్‌కుమార్ మంగళవారం మండలంలో పలు పంచాయతీల్లో పర్యటించారు. ముందుగా మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన అభయహస్తం ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజలు చేసుకున్న దరఖాస్తుల యొక్క ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. నిర్ణీత సమయంలో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీతో పాటు మండలంలోని నందిపాడు, అచ్యుతాపురం గ్రామాల్లో పర్యటించిన ఆయన పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈజీఎస్ సామాజిక తనిఖీ

*పినపాక, జనవరి 09, ప్రభాతవార్త*

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఈజీఎస్ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. సామాజిక తనిఖీ బృందం గత కొన్ని రోజుల నుంచి గ్రామాల్లో గ్రామసభల ఏర్పాటు చేసి సమాచారం సేకరించారన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించే సామాజిక తనిఖీ కార్యాక్రమానికి సంబంధిత శాఖాధికారులు, ప్రజాప్రతినిధులకు మీడియా మిత్రులు సిబ్బంది పాల్గొనాలని కోరారు.

# వలస కూలీలకు ఎస్సైకే రగ్గుల పంపిణీ

**కారేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** మానవసేవయే మాధవ సేవ అని ఒక నానుడి ఉంది. దానికనుగుణంగా ఒకవైపు విధులు నిర్వహిస్తూనే మరొకవైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కారేపల్లి ఎస్సై పి రామారావు వలస కూలీల చలిలో పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని స్వచ్ఛంద సంస్థ సహకారంతో వలస కూలీలకు మంగళవారం రగ్గులు పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఏలా ఉన్నాయి. మహారాష్ట్ర నుంచి కూలీ పని కోసం వచ్చిన వలస కూలీలకు మిర్చి తోటలు వేరటానికి వచ్చారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో మిర్చి కోతకు మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాకు చెందిన సుమారు 40మంది కూలీలు వచ్చారు. వీరు కారేపల్లి బుగ్గ వారు సమీపంలో తాత్కాలిక



గుడారాల్లో నివాసం ఉంటున్నారు. సాయంత్రం పూట తీవ్రమైన చదువుతో ఇదే గుడారాల్లో నివసిస్తున్న విషయం కారేపల్లి ఎస్సై రామారావుకు తెలిసింది. వెంటనే హైదరాబాద్‌కు చెందిన సమ్మారిటర్స్ పర్ ద నేషన్స్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో 40మంది కూలీలకు రగ్గులు పంపిణీ చేసి తన దాతృత్వ గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై



మాట్లాడుతూ.... చలికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి రావడంతో ఈ కార్యక్రమం చేపట్టామని మండలంలోని గుడారాలలో ఉంటున్న వలస కూలీలకు త్వరలో పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సుధాకర్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

## కారేపల్లి రైల్వే స్టేషన్ ముందు రిలే కార్మికుల నిరహారదీక్ష

**కారేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, దీంతో ఉద్యోగుల జీవితాలు నిర్వర్యం అయ్యే ప్రమాదం పడిందని కారేపల్లి రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ పిడమర్తి ప్రసాద్ మంగళవారం పేర్కొన్నారు. కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట ఆల్ ఇండియా రైల్వే మైన్ ఫెడరేషన్ (ఏఐఆర్ఎఫ్) దక్షిణమధ్య రైల్వే మజూర్ యూనియర్ (ఎస్సీఆర్ఎంయు) ఆధ్వర్యంలో నూతన పెన్షన్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దించాలని డిమాండ్‌లో రిలే



నిరహారదీక్షలను చేపట్టారు. ఈ దీక్షలను స్టేషన్ సూపరింటెండెంట్ పిడమర్తి ప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ.... పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)తోనే ఉద్యోగికి ఆర్థిక భరోసా లభిస్తుందని, నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగులు పదవీ విరమణ అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఉద్యోగుల భవిష్యనిధిని షేర్ మార్కెట్‌కు తరలించి ఉద్యోగుల పొదుపు డబ్బులు ప్రభుత్వం జూదం ఆడుతుందని విమర్శించారు. నూతన పెన్షన్ విధానం రద్దు అయ్యే వరకు పోరాడుతామన్నారు. ఈ దీక్షలకు సింగరేణి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉద్యోగులు, కార్మికుల జీవితాల్లో వెలుగు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే యూనియన్ నాయకులు భూక్యా బాలాజీ, నల్లమాద రమేష్, భూక్యా శ్రీను, వైరా శ్రీను, హేమలత, శ్రీలత, సురేస్, రాజు, వీరన్న, శివ, చిన్న, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల కాంగ్రెస్ పాలన పట్ల సర్వత్రా హర్షం

**కారేపల్లి,జనవరి 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 9సంవత్సరాల టీఆర్ఎస్ పాలన అంతమై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన ప్రభుత్వం రాకతో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చినట్లుగా ఉందని కాంగ్రెస్ నేతలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో 30రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప పాలనపై వారు మాట్లాడుతూ.... ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలిపేందుకు వీలుగా ప్రజా పాలన సభలు ఎంతో మేలు చేకూర్చాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 6గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజాపాలన గ్రామసభల ద్వారా ప్రభుత్వమే దరఖాస్తులు అందజేసి అధికారులు పరిశీలనలో తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేందుకు వీలుగా ప్రతి ధరఖాస్తుకు సంబంధిత లబ్దిదారులకు రశీదు ఇవ్వడం జరిగిందన్నారు. ఏలాంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వానికి తమ సమస్యలను విన్నవించుకుని అవకాశం కల్పించిందని తెలిపారు. కొంతకాలంగా సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించి, జనవరి నెల 1న ఇవ్వవలసిన జీతాల చెల్లింపును 4వ తేదీ నాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 1వ తేదీన జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈ మేరకు కాస్త అటూ ఇటుగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు. 100 రోజుల పాలనలో 6గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టి దశల వారీగా పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.






పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ పారిశ్రామికవృద్ధికి పెద్దపీట వేస్తూ... నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ మత్తులేని చైతన్యపు తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో సాగిన ఈ నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజా ఆమోదం పొందిందని అన్నారు.

## ఇరుముళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కారేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద మంగళవారం అయ్యప్ప మాలదారులు, ఆంజనేయస్వామి మాలదారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి, స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అయ్యప్ప స్వామి అనుగ్రహం నియోకవర్గ ప్రజలందరి మీద ఉండాలని ఆకాంక్షించారు. తాను సేవకుడిని మాత్రమేనని, పాలకుడిని కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహా అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భానోత్ దేవుల నాయక్, వీరప్రతాప్, టోనీ ధారావత్ వినోద్, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్ గుగులోత్ భీముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సీడీపీవో



**కారేపల్లి,జనవరి 9, ప్రభాతవార్త :** సింగరేణి మండల పరిధిలో గల చర్లపల్లి, ఒడ్డుగూడెం, గాదెపాడు, 1,2 అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం సీడీపీవో దయామని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లల్ని ఎత్తు, బరువు చూసే విధానం ప్రీ స్కూల్ కార్యక్రమ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల్లో అభ్యాసన మూలలు ఉన్నాయా...? లేదా పరిశీలించారు. అదే విధంగా వస్తువుల నిల్వలు నిజ, పుస్తక నిల్వలు, ఆరోగ్యలక్ష్మీ, భోజనం మెను ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా...? పరిశీలించారు. నాణ్యతతో వండి నారా, శుచిగా వడ్డించారా...? సర్వేలో ఉన్న హక్కు దారులను అందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేశారా....? రెగ్యులర్‌గా పిల్లలు హాజరు చూశారు. 6నెలల నుండి 3సంవత్సరాల పిల్లలకి అందరికీ ఇంటికి రేషన్ ఇస్తున్నారా...? వస్తువు ఎంత ఇచ్చారు...? అందరివీ సంతకాలు ఉన్నాయా...? గర్భిణీలందరూ స్పాట్ ఫీడింగ్‌కి వస్తున్నారా...? అన్న విషయాలు, హక్కుదారులందరి వివరాలు సర్వే రిజిస్ట్రర్‌తో పరిశీలించారు.

## భాగ్యనగర్ తండాలో అయ్యప్ప స్వాముల ఇరుముళ్ళు



**కారేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** సింగరేణి మండలం భాగ్యనగర్‌తండా పంచాయితీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మంగళవారం అయ్యప్పమాల ధ్వనులు ఇరుముళ్ళ కార్యక్రమం నిర్వహించారు. మాలధారులైన 50మందికి పైగా అయ్యప్ప స్వాములు శబరిమలై వెళ్ళేందుకు వీలుగా 40రోజులు ఉపవాస దీక్షలు నిర్వహించి ఇరుముళ్ళతో శబరి వెళ్ళనున్నారు. భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ దంపతులు ఇస్లావత్ సుజాత బన్సీలాల్, స్వాములు ఆశీర్వచనాలు పొందరాడు. ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులతో కిటకిట లాడింది. గురుస్వాములు ప్రత్యేక పూజలతో వైభవంగా ఇరుముడి కార్యక్రమాలను నిర్వహించారు. వందలాది మంది భక్తులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అర్హులకు పదోన్నతులు

**ఇల్లందు అర్బన్,జనవరి, ప్రభాతవార్త9:**



ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎస్సీడబ్ల్యు ఉద్యోగుల్లో అర్హత కలిగిన వారిలో ఎస్ఎల్‌పీ మరియు టైమ్ బాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించిన ఉత్తర్వులనుమంగళవారం విడుదల చేశారు.ఈ సందర్భంగ జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఎస్ఎల్‌పీ మరియు టైమ్ బండ్‌ప్రమోషన్స్ అందించటం జరుగుతుందన్నారు.వీరికి రావాల్సిన ప్రమోషన్ ప్రయోజనాలు సైతం జనవరి నెల వేతనంతో కలిసి వస్తాయన్నారు.ఇదిఇలా ఉండగ ప్రమోషన్స్ పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సత్తుపల్లిలో గ్రామ సభల ద్వారా 25,500 దరఖాస్తులు స్వీకరణ





## ప్రజా పాలన దరఖాస్తులు 92 శాతం ఆన్‌లైన్‌లో పూర్తి

*సత్తుపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రయోగాత్మకంగా గత 28వ తేదీ నుండి ఈనెల 06వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాలకు ప్రజల నుండి 25578 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 8 రోజుల పాటు జరిగిన ప్రజా పాలన గ్రామ సభలలో 23 వార్డులలో 9,681 దరఖాస్తులు రాగా, మండలంలోని 21 గ్రామ పంచాయతీల నుండి 15,897 దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. గ్రామ సభల ద్వారా వచ్చినటువంటి ఈ దరఖాస్తులు లబ్ధి దారులు ఏ ఏ పథకాలకు పెట్టుకున్నది ఈ నెల 5వ తేదీనుండి కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ చేసే పనులలో అధికారులు నిమఘ్నమయ్యారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో 36 మంది సిబ్బంది ఈ ఆన్‌లైన్ కార్యక్రమంలో యుద్ధ ప్రాతిపధికన పగడ్బంధీగా ఈ ఆన్‌లైన్ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం నాటికి మున్సిపాలిటీలో 8907 దరఖాస్తులు పూర్తి చేసి 92 శాతం ఆన్‌లైన్ చేయడం జరిగిందని రేపటి లోగా ఈ ఆన్‌లైన్ కార్యక్రమం పూర్తి అవుతుందని కమిషనర్ కోదూరి సుజాత ప్రభాత వార్తకు చెప్పారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో 48 మంది సిబ్బందిచే 12380 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి చేసి 70 శాతం నమోదు చేయడం జరిగింది. మిగిలిన దరఖాస్తులు మరో రెండు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఎంపిడివో బి. జయరామ్, ఎంపివో కె. కృష్ణలు ప్రభాతవార్తకు తెలిపారు. పై రెండు కార్యాలయాల్లో సిబ్బంది ఆన్‌లైన్ కార్యక్రమాన్ని ఏ విధమైనటువంటి తప్పులు లేకుండా పగడ్బంధీగా నిర్వహిస్తూ కమిషనర్ సుజాత మరియు ఎంపిడిఓ జయరామ్ ,ఎంపివో కృష్ణలు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

# సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించిన "తొలి ఓసీ కిష్టారం"

## 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిలో రికార్డు

*సత్తుపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండలం,కిష్టారం ఓపెన్‌కాస్టు గనిలో సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 20 లక్షల టన్నులకుగాను 83 రోజుల ముందుగానే ఉత్పత్తి లక్ష్యం సాధించి సింగరేణి వ్యాప్తంగా కిష్టారం ఓపెన్ కాస్టు గని నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించి తొలి ఓసీగా రికార్డు సృష్టించింది. ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన వివరాలను ఓసీ ప్రాజెక్టు అధికారి ఎం.వి. నర్సింహారావు మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. 2023-2024వ ఆర్థిక సంవత్సరానికి 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సంస్థ నిర్దేశించినప్పటికీ మంగళవారానికి 20 లక్షల 4 వేల 40 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి సింగరేణి వ్యాప్తంగా టార్గెట్ పూర్తి చేసిన గనులలో తొలి ఓసీ కిష్టారం గనిగా గుర్తింపు తెచ్చుకుంది.సంస్థ నిర్దేశించిన గడువు ఇంకా 83 రోజులు ఉండగా ముందుగానే ఈ టార్గెట్‌ను కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు నేతృత్వంలో ఉద్యోగులు, కార్మికులు అంతా ఐక్యంగా ఉండి అన్ని రక్షణ చర్యలు పాటిస్తూ నిర్దేశించిన సమయం కంటే ముందుగానే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని పీవో నర్సింహారావు తెలిపారు. కిష్టారం ఓసీ ఉద్యోగులు మరియు కార్మికులు అందరి సహాయ, సహకారాలతో తగు జాగ్రత్తలు తీసుకుంటూ రక్షణతోకూడిన ఉత్పత్తిని సాధించినందుకు గాను ప్రాజెక్టు పీవో నర్సింహారావు, మేనేజర్ బుడగం రామకృష్ణ ఉద్యోగులు , కార్మికులకు జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా కంపెనీ అభివృద్ధి మునుముందు అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా జిఎం షాలెం రాజు ఆకాక్షించారు.

## మల్లారంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర

*తల్లాడ, జనవరి 9, ప్రభాతవార్త*



గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు జరుగుతున్న పథకాలపై మండల పరిధిలోని మల్లారం గ్రామపంచాయితీ నందు మంగళవారం వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఆశా కార్యకర్తలు, సెకండ్ ఎఎన్ఎం, పల్లెదవాఖానా వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియమించబడిన వారు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆరోగ్య ఉప కేంద్రాలు అన్ని ఆరోగ్య స్వస్థత కేంద్రాలుగా మార్చబడిన వాటి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యాలు అందేలా కృషిచేయాలని ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ గ్రామపంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, ఎస్‌బిఐ, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోస్టల్ శాఖ సిబ్బంది, వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శలు

*కల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త*

కిష్టయ్య బంజర్ గ్రామంలో గత వారం క్రిందట ప్రమాదానికి గురైన భూక్యా రాములును, భూక్యా ఉపేందర్‌లను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పసుపులేటి శ్రీనివాసరావులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలోజంగం శ్రీనివాస రావు, శివకృష్ణ, బాలకృష్ణ, రాముడు, తండా రాములు, తోట సుబ్బారావు, కాంతారావు, మేకల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.








## ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం కొత్త ఓటర్లే నమోదు చేసుకోవాలి

*పెనుబల్లి, జనవరి 9, ప్రభాతవార్త*



రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే వారు ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందని వారు మాత్రమే చేసుకుంటే సరిపోతుందని కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. కానీ వాట్సాప్ గ్రూపుల్లో గ్రాడ్యుయేట్లు అందరూ ఓటు హక్కు కోసం మళ్ళీ కొత్తగా నమోదు చేసుకోవాలని మెస్సేజ్‌లు వస్తుండటంతో గ్రాడ్యుయేట్లు అయోమయంలో ఉన్నారు. దానికి వివరణ ఇస్తూ గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లిస్టులో ఓటు హక్కు కలిగి ఉండి, గతంలో ఓటు హక్కును వినియోగించుకున్న వాళ్ళు మళ్ళీ నమోదు చేసుకునే పనిలేదని ఆయన తెలిపారు. 2023 వరకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్న వారు ఓటు హక్కుకు అప్లై చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల సమీక్షలకు వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు



*పెనుబల్లి, జనవరి 9, ప్రభాతవార్త*

రాబోయే పార్లమెంట్ ఎన్నికల గురించి ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల సమీక్ష సమావేశం మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి పెనుబల్లి మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సమీక్షా సమావేశానికి తరలివెళ్లారు.

## ఎన్‌సిసి తల్లాడ మండల పాస్టర్ నూతన కమిటీ ఎన్నిక



*తల్లాడ, జనవరి 9, ప్రభాతవార్త*

నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సిసి) తల్లాడ మండల పాస్టర్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం తల్లాడ క్రీస్తు సంఘ ప్రార్థనా మందిరంలో నిర్వహించారు. ఎన్‌సిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బ్రదర్ సంగసాని శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు జనవరి నెల సమావేశంలో ఎన్‌సిసి రాష్ట్ర అధ్యక్షులు బ్రదర్ అలవాల కరుణకార్ ముఖ్య అతిధిగా హాజరై కమిటీను ఎన్నుకున్నారు. నూతన కమిటి అధ్యక్షులుగా బ్రదర్ ఇస్రేవల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా బ్రదర్ హరీష్, మండల జనరల్ సెక్రటరీగా బ్రదర్ ఆర్. కరుణాకర్, జాయింట్ సెక్రటరీగా బ్రదర్ కంచెపోగు జాషువా, కోశాధికారిగా ఎక్కిరాల జాన్సన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బ్రదర్ సాంసన్, యెహెజ్కేలులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి రాష్ట్ర జనరల్ సెక్రటరి ఏసుదాసు, నియోజకవర్గ అధ్యక్షులు బ్రదర్ సీహెచ్. జాన్ మార్క్, మండల దైవ సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియను ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఎన్‌సిసి కౌన్సిల్ పొలిటికల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి సామ్యూల్‌ను కోరగా మండల కమిటి సిఫారుసు చేసిన ప్రతి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి అమలయ్యేలా చేస్తానని ప్రకటించారు.

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందుతుందా...?

## - ల్యాబ్, గ్రంథాలయ క్లాసులు నిర్వహిస్తున్నారా..?
## - మరుగుదొడ్లు విడివిడిగా ఉన్నాయా..?
## - హెచ్‌ఎంను పరిశీలించి వరంగల్ ఆర్‌జేడి





***తల్లాడ, జనవరి 9, ప్రభాతవార్త***

మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు ఎలా ఉంది, మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా, కిచెన్ షెడ్డు ఉందా, త్రాగునీటి సమస్యలు ఉత్పనమవుతున్నాయా, బియ్యం నిల్వలు ఎన్ని ఉన్నాయి...? అంటూ విద్యాశాఖ వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి తల్లాడ జిల్లా పరిషత్ హెచ్‌ఎం పి. ప్రసూనపై ప్రశ్నల వర్షం కురిపించారు. మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయి, వీటిలో బాలురకు ఎన్ని, బాలికలకు ఎన్ని, అన్ని వాడుకలో ఉన్నాయా..? వాడుకలో లేని వాటికి మరమ్మత్తులు చేయాల్సి ఉంటుందా..? అని ప్రశ్నించగా హెచ్‌ఎం ప్రసూన అన్ని వాడుకలో ఉన్నాయని, మరమ్మత్తులు కూడా అవసరం లేదని సమాధానమిచ్చారు. ప్రభుత్వం నుండి ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి యూనిఫామ్ పిల్లలకు ఎన్ని జతలు పంపిణీ చేశారు, పాఠ్య పుస్తకాలు ఇచ్చారా, అవి ఎన్ని దశల్లో పంపిణీ చేశారు, వారానికి మెనూ ప్రకారం మూడు గుడ్లు అందిస్తున్నారా అని ప్రశ్నించారు. అలాగే వారంలో ఏ రోజు ఏ మెనూ వాడుతున్నారు అని కూడా హెచ్‌ఎంను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉందా అని ప్రశ్నించగా ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉందని చెప్పగా పది విద్యార్థులను బోధనకు సంబంధించి ప్రశ్నలు వేయగా విద్యార్థులు సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో లైబ్రరీ ఉందా..? ఉంటే ఎన్ని పుస్తకాలున్నాయి..? తరగతులు నిర్వహిస్తున్నారా, అలాగే సైన్స్ ల్యాబ్ ఉందా, ల్యాబ్‌లో విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు తదితర విషయాలను ఆర్‌జేడి హెచ్‌ఎం ప్రసూనను ప్రశ్నించడమే గాక, పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై హెచ్‌ఎం నుండి వ్రాత పూర్వకంగా నివేదిక తీసుకుంటున్నట్లు తెలిసింది. హెచ్‌ఎం కూడా ఇటీవలనే బదిలీపై తల్లాడ వచ్చారు. ఏది ఏమైనా రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసి ఇన్ని జవాబులు రాబట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో అని విద్యాశాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, అన్నారుగూడెం హెచ్‌ఎం పోలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ గడువులోగా అందించాలి

***ప్రభాతవార్త, సూర్యాపేట***

ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ రైస్ గడువులోగా అందించాలని మిల్లర్లకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. మంగళవారం సంబంధిత అధికారులు, మిల్లర్లతో ఖరీఫ్ 2022 సీఎంఆర్ రైస్‌పై అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లరుల సీఎంఆర్ రైస్ అందించడంలో అలసత్వం చేయవద్దని ఈ నెల 30 వరకు ఇచ్చిన గడువులోగా పెండింగ్ సీఎంఆర్ రైస్ ఎఫ్‌సిఐకు అందించాలని సూచించారు. జిల్లాలో మిల్లులకు సంబందించి సూర్యాపేటలో ఒకటి, కోదాడ 3 నేరేడుచర్ల 2,




తిరుమలగిరి 2లలో ఎక్కువగా సీఎంఆర్ రైస్ పెండింగ్ ఉందని, ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఖరీఫ్ 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లకు 210261.654 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ అందించగా అందులో ఇప్పటి వరకు 163341.070 మెట్రిక్ టన్నుల రైస్ అందించడం జరిగిందని మిగతా 41920.584 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ ఈ నెల 30లోపు అందించాలని లేని యెడల సంబంధిత మిల్లర్లపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. తదుపరి సీఎంఆర్ పెండింగ్ మిల్లుల వారీగా అదనపు కలెక్టర్‌తో సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి మిల్లర్లు ప్రత్యేక దృష్టిసారించి గడువులోగా అందించాలని అలాగే సంబంధిత అధికారులు మిల్లులను తనిఖీలు చేపట్టి సీఎంఆర్ రైస్‌పై నివేదికలు అందించాలని సూచించారు.

# ఎల్‌వోసిని అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

***చండూరు, జనవరి 9 ప్రభాతవార్త***

పేదల పాలిటి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో మేడిపల్లి లక్ష్మణ్ కుమారుడు గౌతమ్ బ్రెయిన్ నందు గడ్డతో మానసికంగా ఆరోగ్యం క్షీణిస్తుందని పెద్ద మొత్తంలో ఆపరేషన్‌కు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలుపగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్‌లు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా రూ. 2.50 లక్షల ఎల్‌వోసిని మంజూరు చేయించి మంగళవారం మునుగోడు క్యాంపు



కార్యాలయంలో బాలునికి అందించారు. ఆపరేషన్‌కు ఖరు ్చ ఎక్కువైనా భరిస్తామని, డాక్టర్లతో మాట్లాడుతానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యేకు బాలుని తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, కల్లెట్ల మారయ్య, ముజ్జు, నల్లగంటి మల్లేష్, వెంకన్న, గంజి వెంకటేశ్వర్లు, రావిరాల రాజు, చెరిపల్లి సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు




## నర్సింహ్మయ్య సేవలు చిరస్మరణీయం



***తిరుమలగిరి సాగర్, జనవరి 09, ప్రభాతవార్త:***

దివంగత నేత, పేదల పక్షపాతి, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నోముల నర్సింహ్మయ్య జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్వర్యంలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికోసం చేసిన పోరాటాలు, నియోజకవర్గంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు మరువలేనివని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చవ్వా నాసర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్, సోషల్ మీడియా అధ్యక్షులు గోపి, గ్రామ రైతు అధ్యక్షులు శాగం కోటిరెడ్డి, సర్పంచ్ సలహాదారులు అంగోతు కోట్యానాయక్, వీరబోయిన మల్లిఖార్జున్, నర్సింగ్ వెంకటేశంగౌడ్, మేరావత్ రతన్‌నాయక్, సీతారాం, దండెం శ్రీను, మహేశ్వరం నాగరాజు, వెంకటరావు, వెంకటయ్య, రామ్‌కోటి, బాలునాయక్, రత్యానాయక్ తదితరులు ఉన్నారు.

## బుసిరెడ్డి పౌండేషన్ అన్నదానం



***తిరుమలగిరి సాగర్, జనవరి 09, ప్రభాతవార్త:***

బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి రంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలం నేతాపురానికి చెందిన సిగపట్ల వెంకటేశ్వర్లు (50) మృతి చెందారు. అయన అంత్యక్రియల అనంతరం బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ రంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్థికంగా ఇబ్బంది ఉన్న పేదవాళ్లు 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు గురుస్వామి అన్నదానం



***కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త***

అయ్యప్ప మాలధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు మంగళవారం శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో మధ్యాహ్నం అయ్యప్ప గురుస్వాములకు చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, చేరుపల్లి గోపి స్వాములు అన్నదానం చేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడిగె శంకర్‌గౌడ్ స్వామి, భూతరాజు సత్తయ్య స్వామి, ఐడియా రాజు స్వామి, కుంభం యాదగిరిగౌడ్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# నూరు శాతం గ్రేడ్ వచ్చేలా శ్రద్ధ చూపాలి

**-గ్రేడ్ తగ్గితే సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్‌లపై చర్యలు తప్పవు**

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పీఎంహెచ్ హాస్టల్స్‌లో 10వ తరగతి చదువుతున్న గిరిజన బాల, బాలికలు ముఖ్యంగా స్లో లెర్నర్, ఈ గ్రేడ్ ఉన్న బాల, బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ శ్రద్ధ కనపరిచి, ఇప్పటి నుండే 10వ తరగతిలో 10/10 గ్రేడ్ వచ్చేలా సంబంధిత ఏటిడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్‌లు చొరవ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ మందిరం నుండి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పీఎంహెచ్ హాస్టల్స్ లో పనిచేయుచున్న ఏటీడీవోల పరిధిలోని హెచ్ఎం, వార్డెన్‌లతో రాబోయే 10వ పరీక్షల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనంతరం పీవో మాట్లాడుతూ .. ప్రతి పాఠశాలలో ముఖ్యంగా ఖమ్మం జిల్లా పరిధిలోని 10 ఆశ్రమ పాఠశాలలు, 08 హాస్టల్స్, 12 పీఎంహెచ్ హాస్టల్స్‌లో దాదాపు 550 మంది విద్యార్థిని, విద్యార్థులు, 10వ తరగతి వరకు చదువుతున్నారని, తప్పనిసరిగా 10/10 రిజల్ట్ వచ్చేలా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్‌లు, సబ్జెక్టు టీచర్‌లు, పిల్లలు 100 శాతం హాజరయ్యే విధంగా కృషి చేయాలని, అలాగే సబ్జెక్టు టీచర్‌లు ప్రతి రోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని, ఇప్పటి నుండే 10వ తరగతి పరీక్షల నిర్వహణకు 100 రోజుల ప్రణాళిక ప్రకారం డైలీ స్లిప్ టెస్ట్, వారం వీక్లీ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని, అలాగే సులభ పద్ధతిలో ఇంగ్లీష్, లెక్కలు విద్యార్థుల చేత చేయించడానికి రూపొందించిన వీడియో గ్రాఫ్‌ను తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలని, ముఖ్యంగా ఈ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. హెచ్.ఎం, వార్డెన్‌లు, సబ్జెక్టు టీచర్‌లు అందరూ తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని, పాఠశాలలకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్, ముఖ్యంగా కంప్యూటర్, సీసీ కెమెరాలు, టీవీలు సక్రమంగా పనిచేయాలని, ప్రొజెక్టర్ పనితీరు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తున్నది, వాటి వివరాలు పొందుపరచాలని, అలాగే కంప్యూటర్ ప్రొజెక్టర్ డైలీ విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేకంగా ఒక టీచర్‌ను నామినేట్ చేయాలని అందుకు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. 10వ తరగతిలో స్లో లెర్నర్ విద్యార్థుల కొరకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్, సబ్జెక్ట్ ఎక్స్ బుక్ ఇప్పటికే సరఫరా చేసినందున ప్రతి రోజు విద్యార్థిని, విద్యార్థుల చేత వారికి అర్థమయ్యే రీతిలో చదివించాలని, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుని ప్రత్యేకమైన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అందుకు వార్డెన్‌లు ప్రతి రోజు మెనూ సక్రమంగా అందుతున్నది లేనిది చూడాలని అన్నారు. రాబోయే 10వ తరగతి పరీక్షల్లో మాత్రం 10/10 రిజల్ట్ వచ్చేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అన్నారు. ఖమ్మం, వైరా ఏటిడివో పరిధిలోని కొన్ని ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో త్రిఫేస్ కరెంటు సమస్య, చిన్న చిన్న మరమ్మత్తులు ఉండడం వలన విద్యార్థిని, విద్యార్థులకు రాత్రి పూట చదువుకోవడానికి చాలా ఇబ్బంది కలుగుతున్నదని, డీడీ ట్రైబల్ వెల్ఫేర్, ఏటిడివో పీవో దృష్టికి తీసుకుని వెళ్ళగా ఎక్కడ సమస్యలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు వీలైనంత తొందరగా సమర్పించాలని, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని పీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఎన్.విజయలక్ష్మి, ఏసీఎంవో నాగేశ్వరరావు, వైరా ఏటిడివో జహీరుద్దీన్, హెచ్ఎంలు, వార్డెన్‌లు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన హంగులతో భవన సముదాయాల నిర్మాణం చేపట్టాలి

**- త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి వ్యాపారులకు అందించాలి**

**- ఎమ్మెల్యే కూనంనేని, సీఎండీ బలరాం**

**కొత్తగూడెం, జనవరి 9 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం పట్టణంలోని రైతుబజార్ ఏరియాలోని సింగరేణి వ్యాపార సముదాయాలను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎండీ బలరాంతో కలిసి పరిశీలించారు. వ్యాపారులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేని సంస్థకు చెందిన ఈ సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సింగరేణి అధికారులతో కలిసి కూనంనేని ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ భవనాలు పురాతనమైనవి కావడం వల్ల వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులకు చెప్పారు. పాత భవనాల స్థానంలో వెంటనే కొత్తవి నిర్మించాలని, వ్యాపారులకు నష్టం జరగకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐటీయూసీ నాయకులు గెద్దాడి నగేష్, వంగా వెంకట్‌లు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# వాహనదారులు రేడియం స్టిక్కర్లను వేయించుకోవాలి

**-భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పునరావృత్తం కాకుండా వాటిని నివారించే చర్యల్లో భాగంగా భద్రాచలం పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్‌లకు రేడియం స్టిక్కర్లు వినియోగం, ఉపయోగాలకు సంబంధించి అవగాహణ సదస్సును బ్రిడ్జిసెంటర్‌లో ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 25 ట్రాక్టర్‌లను పట్టుకుని వాటికి రేడియం స్టిక్కర్లను వేపించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ .. భారీ వాహనాల్లో తక్కువ దృశ్యమానత, ప్రతిబింబించే రేడియం స్టిక్కర్లు లేకపోవడం తరుచుగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా మారిందని అన్నారు. రానున్న 15 రోజుల వరకు రేడియం స్టిక్కర్లు లేని వాహనదారులు, స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద పొందాల్సిందిగా ఏఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో వస్తువులను, జామాయిల్ కర్రలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ఇటీవల కాలంలో ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వాడకాన్ని తగ్గించారని, హెల్మెట్ వాడితే మీ కుటుంబమే సురక్షితంగా ఉంటుందని, పోలీసులు జరిమానా విధిస్తారని, నాసిరకం హెల్మెట్లు వాడవద్దని, ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లు మాత్రమే ఉపయోగించాలని పలు సూచనలు చేశారు. రాత్రి సమయాల్లో వాహనాలపై తిరుగుతూ పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు ఎవరు చేసినా వారిపై ఎంతటి చర్యలు తీసుకోవడానికైనా వెనుకాడబోమని ఏఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ సీఐ నాగరాజురెడ్డి, ఎస్సై పీ.వీ.ఎన్.రావు, ట్రాఫిక్, టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌డిఓకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ డ్రైవర్ల సంఘం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఆర్‌డిఓ జి.గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ గణేష్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.అబ్దుల్ హకీమ్, తేజావత్ పంతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు హరినాథ రెడ్డి, జిల్లా ముఖ్య సలహాదారులు మామిడి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వీరారెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎస్‌కే.జానీమియా, నాయకులు ఎస్‌కే.అబ్దుల్ పాషా, ఉస్మాన్, రఫీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.